

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 18 మార్చి 2025 12 పేజీలు


# అంగరంగ వైభవంగా శివ కళ్యాణ వేడుకలు

- భక్తులతో నిండిపోయిన రాజన్నాలయం
- కళ్యాణాన్ని తిలకించడానికి ఎల్ఈడి స్క్రీన్ ల ఏర్పాటు
- ఉచిత అన్నదానం ఏర్పాటు చేసిన ఆలయ అధికారులు
- 150 మంది పోలీసులతో ప్రత్యేక బందోబస్తు





సూర్య వేములవాడ

తెలంగాణ రాష్ట్రంలోనే అతి పెద్ద శైవ క్షేత్రమైన, వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో సోమవారం శివ కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈనెల 16 నుండి 20 వరకు ఐదు రోజులపాటు జరిగే శివ కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా సోమవారం చైర్మన్ చాంబర్ ముందు భాగంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి వార్ల దివ్య కళ్యాణం అంగరంగా వైభవంగా కన్నుల పండుగగా జరిగింది. వరుడు శ్రీ రాజరాజేశ్వర స్వామి, వధువు పార్వతి దేవి అమ్మవారిని మేళా తాళాలతో చైర్మన్ చాంబర్ ముందు ఏర్పాటుచేసిన ప్రత్యేక కళ్యాణ వేదిక వరకు ఎదుర్కొల్లు జరిగాయి. వరుడు తరుపున ఆలయ ఈఓ, వధువు తరుపున అర్చకులు పెళ్లి పెద్దలుగా వ్యవహరించగా, వరకట్నంగా 551 కోట్లు చెల్లిస్తామన్నారు. కన్యాదాతలుగా ఈశ్వర గారి సురేష్, నాగలక్ష్మి దంపతులు వ్యవహరించారు. అంతకు ముందు ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు నమిలకొండ ఉమేష్ శర్మ అధ్వర్యంలో అభిజిత్ లగ్న మూహుర్తమున ఉదయం 10.55 ని,,ల నుండి 12.05 ని,,ల వరకు వేద మంత్రాలతో శ్రీ స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. మరో వైపు శ్రీ స్వామి వారి కళ్యాణం జరుగుతుండగా శివ పార్వతులు ఒకరిపై ఒకరు తలంబ్రాలు పోసుకోని శివుడిని పెళ్లాడినట్లు స్మరించుకున్నారు.

2లో







## విద్యార్థులు బిజినెస్ స్కిల్స్ పెంపొందించుకోవాలి

- ఆర్గానిక్ పంట ఉత్పత్తులను ప్రోత్సహించాలి
- కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- కరీంనగర్లో విద్యార్థులు ఏర్పాటు చేసిన మోడల్ కూరగాయల సంత ప్రారంభం

సూర్య కరీంనగర్ ప్రతినిధి

2లో



## ధరణి సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

సూర్య జగిత్యాల ప్రతినిధి



ధరణి దరఖాస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్డీవోలు, తహసిల్దార్లు, అదనపు కలెక్టర్ బి.ఎస్ లత తో కలసి సమీక్ష నిర్వహించారు. ఆయా మండల వారిగా ధరణి దరఖాస్తులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్లో వున్న అన్ని దరఖాస్తులు ఈ నెల (మిగతా 2లో)

# అంగరంగ వైభవంగా శివ కళ్యాణ వేడుకలు





**సూర్య వేములవాడ**

శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారల దివ్య కళ్యాణం తిలకించడానికి రాష్ట్రం నలుమూలల నుండి వేలాది గా భక్తులు శివపార్వతులు తరలివచ్చారు. దీంతో రాజన్న ఆలయంతో పాటు ఆలయ పరిసరాలు భక్తులతో నిండిపోయింది. దాదాపు 2 గంటల పాటు జరిగిన కళ్యాణాన్ని భక్తులు అసక్తిగా తిలకించారు. ప్రధానంగా కళ్యాణం జరిగేటప్పుడు శివ పార్వతులు చేతిలో త్రిశూలంను కదలిస్తూ, ఒకరిపై ఒకరు తలంబ్రాలు పోసుకుని తమ భక్తి పారవశ్యాన్ని చాటుకున్నారు.

## ఆదిదంపతులకు పట్టు వస్త్రాలు

శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి దివ్య కళ్యాణ మహోత్సవానికి ఆదివారం సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పట్టు వస్త్రాలను, తలంబ్రాలను సమర్పించారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం తరుపున ఆలయ ఈవో వినోద్ , మున్సిపల్ కమిషనర్ గోనె అన్వేష్, బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సతీమణి మంజుల కళ్యాణానికి పట్టు వస్త్రాలను, తలంబ్రాలను సమర్పించారు.



## శ్రీరామనవమి రోజున ఇదే తంతు

శివ కళ్యాణం రోజున మాత్రమే కాకుండా ప్రతియేటా శ్రీరామ నవమి రోజున వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో ఇదే తంతు కొనసాగుతుంది. శ్రీరామనవమికి అంతట సీతారాముల కళ్యాణం జరిగితే వేములవాడ రాజన్న సన్నిధిలో సీతారాముల కళ్యాణం జరుగుతున్న మూహుర్తాన శివపార్వతులు, జోగినీలు శివుడిని వివాహం చేసుకుంటారు. శివ కళ్యాణం రోజున వచ్చిన వారికంటే రెట్టింపు సంఖ్యలో శ్రీరామనవమికి శివపార్వతులు, జోగినీ, హిజ్రాలు లు తరలివస్తారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా మహారాష్ట్ర, కర్నాటక నుంచి సైతం భక్తులు తరలి వస్తారు.




150 మంది పోలీసులతో ప్రత్యేక బందోబస్తు

రాజన్న సన్నిధిలో జరిగిన శివకళ్యాణం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఆదేశానుసారం 150 మంది పోలీసులతో కళ్యాణ వేదిక వద్ద, ఆలయ పరిసరాల్లో, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేసినట్లు పట్టణ సీఐ వీరప్రసాద్ తెలిపారు.

### ఉచిత అన్నదానం

శివ కళ్యాణానికి వచ్చే భక్తులకు దేవాలయం తరపున ఆలయ పార్కింగ్ ప్లేస్ లోని చలువ పందిళ్ళ కింద ఉచిత అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. కళ్యాణ తంతు ముగియగానే భక్తులు అన్నదానానికి పోటెత్తి, స్వామివారి అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు.

## బస్టాండ్ లో భక్తుల రద్దీ

ఆది దంపతుల కళ్యాణానికి విచ్చేసిన భక్తుల రద్దీతో తిప్పాపూర్ ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణం పూర్తిగా నిండిపోయింది. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు చూశారు.




# విద్యార్థులు బిజినెస్ స్కిల్స్ పెంపొందించుకోవాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

విద్యార్థులు విద్యారంగంలో చక్కగా రాణిస్తూనే వ్యాపార రంగంలోనూ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. మనం తినే ఆహారాన్ని అందిస్తున్న రైతుల కష్టనష్టాలను స్వయంగా తెలుసుకోవాలని సూచించారు. వారు ఎంతో కష్టపడితే మనకు పంట ఉత్పత్తులు అందుబాటులోకి వస్తున్నాయని పేర్కొన్నారు. సోమవారం కరీంనగర్లోని కాశ్మీర్ గడ్డ రైతు బజార్లో ప్రభుత్వ పాఠశాలల్లో పండించిన కూరగాయలతో విద్యార్థిని విద్యార్థులు ఏర్పాటుచేసిన మోడల్ వెజిటేబుల్ మార్కెట్ ను జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కూరగాయల సంత జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జన్య ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ కూరగాయల స్టాళ్లను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. కూరగాయల విక్రయాలపై అనుసరించాల్సిన వ్యూహాలను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బిజినెస్ స్కిల్స్ ఉపయోగించి




మార్కెట్లో అమ్మకాలు సాగిస్తే అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చు అని పేర్కొన్నారు. దీంతోపాటు సేంద్రీయ పద్ధతుల వల్ల పండించిన కూరగాయల లాభాలను కూడా వినియోగదారులకు వివరించాలని సూచించారు. సేంద్రియ పద్ధతుల్లో పండించిన పంట ఉత్పత్తులు, కూరగాయలను ఎక్కువగా వాడుకునేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా ఆర్గానిక్ పంట ఉత్పత్తులను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు మంచి కాన్సెప్ట్ తో వ్యాపార రంగంలో ప్రతిభ కనపరుస్తున్నారని ఇది నవ శకానికి నాంది పలుకుతుందని, అన్ని రంగాల్లో విద్యార్థులు ప్రతిభను చూపాలని తమకు ఎవరు సాటి రారని నిరూపించాలని సూచించారు. విద్యార్థులు చదువుతోపాటు వ్యాపార రంగంలోనూ మెలకువలను నైపుణ్యాలను పెంపొందించుకుంటూ ముందుకెళ్తే జీవితంలో అత్యుత్తమంగా స్థిరపడతారని తెలిపారు. రాబోయే రోజుల్లో విద్యార్థులకు మరిన్ని కొత్త కొత్త కాన్సెప్ట్ లతో వినూత్నమైన కార్యక్రమాలను చేపడతామని వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సేంద్రియ పద్ధతుల వల్ల పండించిన కూరగాయలు ఆరోగ్యానికి ఎంతో లాభదాయకమని, ప్రజలు తల్లిదండ్రులకు వీటి గురించి విస్తృతంగా అవగాహన కల్పించాలని విద్యార్థులను కలెక్టర్ కోరారు. జిల్లా కలెక్టర్ స్వయంగా తన డబ్బులతో కూరగాయలను విద్యార్థుల నుంచి కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రావు, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, కోఆర్డినేటర్స్ అశోక్ రెడ్డి, శ్రీనివాస్, జన్య ఫౌండేషన్ ఆపరేషన్ మేనేజర్ సురేందర్, విద్యాశాఖ అధికారులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ధరణి సమస్యలను వెంటనే పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

చివరి వరకు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ధరణి దరఖాస్తులు ఇప్పటి నుండి ప్రతి ధరణి దరఖాస్తులు సంబంధించిన ఏ దరఖాస్తు అయిన 10 రోజుల లోపు వెను వెంటనే క్లియర్ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు మధు సుధను, జివాకర్ రెడ్డి , తహసీల్దార్లు, పాల్గొన్నారు.

## వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామక్రిష్ణ కాలనీ గ్రామనికి చెందిన కళ్లెం పవన్ కి హెూళి పండుగ రోజు యాక్సిడెంట్ అవ్వగా పరిస్థితి విషమించడంతో కరీంనగర్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నడు విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్ మామిడి హాస్పిటల్ కి వెళ్లి 5000 ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందజేశారు.

## మాజీ మేయర్ సునీల్ రావుకు సన్మానం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పద్మనాయక వెలమ సంఘం కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో యాదగిరి సునీల్ రావుని కలిసి తన ఐదు సంవత్సరాల పదవి కాలాన్ని దిగ్విజయంగా కరీంనగర్ నగరని పూర్తి స్థాయి అభివృద్ధి చేసిన యాదగిరి సునీల్ రావుని పద్మనాయక వెలమ సంగా కార్యవర్గ సభ్యులు కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలపడం జరిగింది.

## గ్రామ గ్రామాన సీతారాముల కళ్యాణం ఉత్సవాలు

**సూర్య, హుజురాబాద్ రూరల్**




హిందువుల ఆరాధ్య దైవమైన సీతారాముల కళ్యాణాన్ని హుజురాబాద్ డివిజన్ లో గ్రామ గ్రామాన భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని విశ్వ హిందూ పరిషత్ హుజురాబాద్ మండల అధ్యక్షుడు కంకణాల రమేష్ రెడ్డి అన్నారు. సోమవారం హుజురాబాద్ మండలం కనుకులగిద్ద గ్రామంలో విహెచ్పి ముఖ్య నాయకులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం పురస్కరించుకొని ప్రతి గ్రామంలోని రామోత్సవాలు జరపాలని, ప్రతి ఇంటిపై కాషాయ ధ్వజం ఎగరవేయాలనే లక్ష్యం పెట్టుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో విశ్వహిందూ పరిషత్ మండల కార్యదర్శి భాషాబోయిన చంద్రయ్య, సుధాకర్ రెడ్డి, రావుల సురేష్, కిషన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ వేడుకలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం వల్భాపూర్ గ్రామంలో శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవంలో భాగంగా సోమవారం ఆలయ ఆవరణలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవ మూర్తులను అలంకరించి వేద పండితుల మంత్రోచ్చారణలు, వందలాది మంది భక్తులు వీక్షిస్తుండగా కళ్యాణ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ కామిడి శ్రీనివాస్ రెడ్డి, సమ్మిరెడ్డి, తిరుపతి రెడ్డి, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కసీఆర్, కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్, కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన నాయకులు. ఈ సందర్భంగా మండల బిఆర్ ఎస్ అధ్యక్షుడు గజబీంకర్ రాజన్న మాట్లాడుతూ మంత్రులే ముందుండి కేసీఆర్, కేటీఆర్,జగదీశ్వర్ రెడ్డి ల దిష్టిబొమ్మలు దగ్ధం చేయడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశామని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక,ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి అన్ పార్లమెంటరీ పదాలు మాట్లాడకున్నా మాట్లాడినట్టు చిత్రీకరించి రాష్ట్ర ప్రజల దృష్టిని మరల్చడానికి శాసనసభ సమావేశాల నుండి సస్పెండ్ చేయడం,దిష్టిబొమ్మలు దగ్ధం చేయడం కార్యక్రమాలు చేస్తున్నారని మండిపడ్డారు. అనంతరం మాజీ ఎంపీపీ పడిగెల మానస మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన 6 గ్యారంటీల అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం ఆపసోపాలు పడుతుందని, కెసిఆర్, కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మలు దగ్ధం చేయడం హేయమైన చర్యగా భావిస్తున్నానని,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కానీ, ఎమ్మెల్యేలు కానీ ఎవరినీ కించపరిచే మాటలు మాట్లాడారని,రాష్ట్ర ప్రజలు అందరూ చూస్తున్నారని ఇప్పుడు ఎవరు ఎలా మాట్లాడుతున్నారని, దళితుల్ని కించపరచామని అంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ నడిబొడ్డున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని ఆవిష్కరించామని, అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులైనా అంబేద్కర్ విగ్రహానికి దండ కూడా వేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకట రమణారెడ్డి,మాజీ ఎంపీపీ, మాజీ ఏఎంసీ చైర్మన్ పూసపెల్లి సరస్వతి,మాజీ మండల అధ్యక్షుడు ఆంకారపు రవీందర్, మాజీ సర్పంచులు మాట్ల మధు, వలకొండ వేణు గోపాల్ రావు, కొయ్యడ రమేష్,మాజీ జడ్పీటిసి కోడి అంతయ్య,సురభి నవీన్ రావ్,సిలివేరి చిరంజీవి, గుండు ప్రేమ్ కుమార్,పడిగల రాజు,బండి జగన్,క్యారం జగత్,మోతే మహేష్ యాదవ్,ఆత్మకూరు చంటి యాదవ్,పాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్, అమర్ రావు, కందుకూరి రామ గౌడ్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేరెళ్ల పిహెచ్సిని సందర్శించిన డాక్టర్ల బృందం

**సూర్య తంగళ్లపల్లి**



కలెక్టర్ ఆదేశానుసారం,డిఎంహెచ్ఓడాక్టర్ రజిత ఆధ్వర్యంలో ఎల్సిడిసి సర్వేలో భాగంగా డాక్టర్ కె అనిత,ప్రోగ్రాం ఆఫీసర్ లెప్రసీ,ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రామకృష్ణ పిహెచ్సి నేరెళ్లను సందర్శించి నారు. (LCDC ) ఎల్సిడిసి సర్వే ఎలా చేస్తున్నాం ాఁ అని జిల్లెల్ల గ్రామంలో పరిశీలించారు. ఇందు లో భాగంగా సర్వే పకడ్బందీగా చేయాలి ఒక్క హౌస్ కూడా మిస్ కాకుండా సర్వే చేయండని ఆశాలను, ఏఎన్ఎంలను, సూపర్వైజర్లను డాక్టర్ అనిత ఆదేశించినారు, కుష్టువ్యాధి ప్రారంభ దశలోనే రాగి రంగు మచ్చలు,స్పర్శ జ్ఞానం లేని మచ్చలు,ఎరుపు రంగు మచ్చలు,మొద్దు బారిన మచ్చలు ఇలాంటి మచ్చలు ఎట్లాంటివి ఉన్న గాని ప్రారంభ దశలోనే ఆశాలు గుర్తించి చికిత్స ప్రారంభిస్తే వారికి అంగవైకల్యం రాకుండా కాపాడవచ్చు డాక్టర్ అనిత అన్నారు.డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ NCDC నాన్ కమ్యూనికేబుల్ డిసీస్ ఉన్న పేషంట్లను ప్రతిరోజు సిస్టం లో అప్డేట్ చేయాలన్నారు,సర్వే కూడా పకడ్బందీగా చేయాలన్నారు,కేసులు ఎక్కువ కావాలి ప్రతి రోజు అప్డేట్ చేయాలి అన్నారు.ఈ కార్యక్రమం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ చంద్రిక,డిపిఎమ్ఓ ఈ.దేవి సింగ్,సిహెచ్ఓ సత్యనారాయణ,హెల్త్ సూపర్వైజర్ రాజేందర్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## ఘనంగా ఏనుగు మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య రుద్రంగి**



బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి జన్మ దిన వేడుకలను రుద్రంగి మండల కేంద్రంలో సోమవారం టిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలు పురస్కరించుకొని బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు కొడ గంటి శ్యామ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకు న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజల అభివృద్ధి కోసం, ప్రజల సమస్యలను తీర్చేందుకు ఏనుగు మనోహర్ రెడ్డి అహర్ని షలు కృషి చేస్తున్నారన్నారు. ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, వారు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంచె రాజేశం, కంటె రెడ్డి, ఉప్పులూటి గణేష్, తలారి నర్సయ్య, కాదాసు లక్ష్మణ్, గెంటె ప్రశాంత్, సామ నాగేష్, ఆకుల గంగాధర్, నాగరాజులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నం

### -సెస్ ఎఈ కుమార స్వామి

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలోనిలో ఓల్టేజ్, విద్యుత్ సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని సెస్ ఎఈ కుమార స్వామి అన్నారు. సోమవారం రుద్రంగి మండల కేంద్రం లోని ఎల్లయ్య కుంట ప్రాంతంలో కెపాసిటర్ బ్యాంకును సెస్ ఎఈ కుమార స్వామి అమర్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో లో ఓల్టేజ్ సమస్య పరిష్క రించేందుకు సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం ఆదేశాల మేరకు రైతులకు ఇబ్బంది కలుగకుండా కెపాసిటర్ బ్యాంకును అమర్చడం జరిగిందన్నారు. లో ఓల్టేజ్, హై ఓల్టేజ్ ని కంట్రోల్ చేసే పవర్ ఈ కెసాసిటర్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## తడగొండలో పశు వైద్య శిబిరం..

### - వ్యవసాయ విద్యార్థుల ఆధ్వర్యంలో

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో వ్యవసాయ విద్యార్థులు పశువుల ఆరోగ్య పరీక్షల క్యాంప్ పశు వైద్యాధికారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో బోయినపల్లి పశువైద్య అధికారి Ar. Batich, మెడికల్ రిప్రెంటేటివ్ ఎం రవీందర్, ప్యాక్స్ డైరెక్టర్ గుడి శ్రీని వాస్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా, విద్యార్థులు, డాక్టర్ తో సహా పశువుల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వాటికి తగిన మందులను రైతులకు పశు వైద్యాధికారి అందచేసారు.

## దిష్టి బొమ్మలు దహనం చేయడం అవివేకానికి నిదర్శనం

**సూర్య గంభీరావుపేట**



మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మాజీ మంత్రులు కేటీఆర్ జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మల ను ఆదివారం దహనం చేయ డాన్ని తీవ్రంగా ఖండిస్తు న్నామని మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు ఏడబోయిన రత్నాకర్ అన్నారు. సోమవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో పరిపాలన సరిగా చేయక ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యులు అడిగే ప్రశ్నలకు జవాబు చెప్పలేక ప్రజల దృష్టిని మరల్చడానికి బిఆర్ఎస్ శాసనసభ్యులు జగదీశ్వర్ రెడ్డి ని సస్పెన్షన్ చేయడం, బిఆర్ఎస్ నాయకు ల చిత్రపటాలను కాంగ్రెస్ చెంచాలు దహనం చేయడం వారి అవివేకానికి నిదర్శనమని వీటిని తీవ్రంగా ఖండిస్తున్నామని రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ ప్రధా న కార్యదర్శి చిట్టెంపల్లి బిక్షపతి మండల ఉపాధ్యక్షుడు నిమ్మ శ్రీకాంత్ రెడ్డి ఎగదండి అర్జున్ దోసల శంకర్ అరేటి బాబు పంగ బాలకృష్ణ చిలువేరీ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వీడ్కోలు హంగామా

- ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు
- ప్రొజెక్టర్‌పై చూపిన ఉపాధ్యాయులకు విద్యార్థులకు మధ్య అనుభవాలు, జ్ఞాపకాలు

**సూర్య ముస్తాబాద్**



ముస్తాబాద్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకను స్వస్తి పేరిట సోమవారం ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రధానోపా ధ్యాయులు అంబటి రవీందర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్ర మాన్ని ప్రారంభించారు.భవిష్యత్తులో సవాళ్లను ఎదుర్కొంటూ సమాజంలో ప్రత్యేక స్థానం సంపాదించుకోవాలని సూచించారు.పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచి విద్యాసంస్థలకు,తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.అలాగే పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులతో వారికున్న అనుభవాలను,వారితో గడిపిన జ్ఞాపకాలన ప్రొజెక్టర్ పై చూపించారు.ప్రధానోపాధ్యాయులు అంబటి రవీందర్,ఉపాధ్యాయులు రాజ్ మహమ్మద్,లక్ష్మణ్, శ్రీమతి,జ్యోతి రాణి, జోత్స్న, ప్రజల,ప్రసాద్, శ్రీనివాస్, గోవర్ధన్,వీరస్వామి, రాజశేఖర్‌లు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డేలో 18 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పి

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రతి సోమ వారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్.బి.గితే తెలిపారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ డేలో ప్రజల నుండి 18 ఫిర్యాదులు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు.పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితు లకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యా దులు ఆన్ లైన్‌లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ, ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## గురుకులాల్లో విద్యార్థులకు గీజర్లు ఏర్పాటు చేయండి

### - శాసనసభలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య వేములవాడ**



తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గురుకుల పాఠశాల ల్లో విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, సోలార్ పవర్ ఆధారిత గీజర్లను ఏర్పాటు చేయా లని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనస భ్యులు ఆది శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం తెలంగాణ శాసనసభలో గురుకులాల నిర్వహణపై జరిగిన చర్చలో పాల్గొన్న ఆయన, విద్యార్థుల సౌకర్యాన్ని పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులు వేకువజామున లేచి చన్నీళ్లతో స్నానం చేయడం వల్ల అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని, అందుకే అన్నీ హాస్టళ్లలో గీజర్లను అందుబాటులోకి తేవాలని విజ్ఞప్తి చేశారు. కొన్ని గురుకుల హాస్టళ్లలో ఇప్పటికే సోలార్ పవర్ ఆధారిత గీజర్లు ఉన్నప్పటికీ, చాలా స్కూళ్లలో ఈ సదుపాయం అందుబాటులో లేకపోవడ ంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని అన్ని గురుకులాల్లో తక్షణమే గీజర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శాసనసభ వేదికగా ప్రభుత్వానికి సూచించారు.

## ట్రాక్టర్ ఢీకొని గొర్ల కాపరి మృతి

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి నుండి వేములవాడ వెళ్లే రహదారిలో గల పెట్రోల్ బంకు వద్ద ట్రాక్టర్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొనగా వ్యక్తి మృతి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బోయినపెల్లికి చెందిన సుంకాని మల్లేశం గొర్ల కాపరి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా పెట్రోల్ బంకు వద్ద ట్రాక్టర్ డీ కొట్ట డంతో మల్లేశం అక్కడికక్కడే మృతి చెందాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.





# భక్తి శ్రద్ధలతో శివ పార్వతుల కళ్యాణం

**సూర్య జగిత్యాల అర్బన్**

జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని 108 శ్రీచక్ర సహిత శ్రీ లలితామాత ఆలయంలో సోమవారం శివ పార్వతుల కల్యాణన్ని బ్రహ్మర్శి తీగుళ్ల విషు శర్మ ఘనంగా నిర్వహించారు. ఆలయ ధ్వితీయ వార్షికోత్సవ వేడుకల్లో శివ పార్వతుల కళ్యాణం భక్తి శ్రద్ధలతో వేద బ్రాహ్మ నోత్తములు జరిపించగా మహిళలు, భక్తులు ఆధ్యాత్మిక వాతావరణంలో శివనామా స్మరణ చేస్తూ తిలకించారు.రెండు రోజుల పాటు జరిగిన వేడుకలు వాస్తు శాస్త్ర పండితులు శ్రీమాన్ నంబీ వేణుగోపాలా చార్య కౌశిక పర్యవేక్షణలో బ్రహ్మశ్రీ తీగుళ్ల విషు శర్మ నేతృత్వంలో, ఆలయ ఫౌండరి ట్రాస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య, ఆలయ



కమిటీ, ట్రస్టీ సభ్యుల సమక్షంలో వార్షికోత్సవ వేడుకలు ముగిశాయి. అమ్మవారిని భక్తులు, సుహాషిణిలు దర్శించుకుని భక్తి, శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు.పొలాసలోని 108 శ్రీ చక్ర సహిత లలితామాత ఆలయంలో ఆలయ ఫౌండరి ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య ఆధ్వర్యంలో శ్రీ చక్రాలకు మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. దేవాలయంలో ఉదయం గణపతి పూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం వంటి కార్యక్రమాలు నిర్వహించిన పండితులు శివ పార్వతుల కల్యాణన్ని అత్యంత వైభవోపేతంగా జరిపించారు.అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు పాలెపు అజయ్ శర్మ, దేవాలయ కమిటీ సభ్యులు, ట్రస్టీ సభ్యులు వుటూరి శ్రీనాథ్, పాంపట్టి రవీందర్, జిల్లా ప్రభాకర్, మార రాజేశం, వుటూరి కళ్యాణి, పాంపట్టి సులోచన, పెద్ది అశ్విని, అర్చన, వనజ, మహేందర్, భక్తులు, మాతలు పాల్గొన్నారు.

# యావర్ రోడ్డు విస్తరణ పనులు వెంటనే చేపట్టాలి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రధాన సమస్య అయిన యావర్ రోడ్డు విస్తరణ పనులు వెంటనే చేపట్టాలని భారత్ సురక్ష సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈమెరకు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ యావర్ రోడ్డు విస్తరణ నినాదం కేవలం ఎన్నికల హామీగానే మారిపోయిందని, రోడ్డు వెడల్పు లేక ఎంతోమంది రోడ్డు ప్రమాదాలకు గురై మృతి చెందుతున్న అధికార పార్టీ నాయకులు పట్టించు కోవడంలేదని ఆరోపించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు యావర్ రోడ్డు విస్తరణను



వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. యావర్ రోడ్డు విస్తరణ పనులను వెంటనే చేపడతామని హామీ ఇచ్చిన ప్రభుత్వం రోడ్డు విస్తరణ పనులను చేపట్టకుండా ముఖం చాటేస్తున్నారని విమర్శించారు. కేవలం ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నచోటే తూతూ మంత్రంగా విస్తరణ చేపట్టి చేతులు దులుపుకున్నారని, పాత బస్టాండ్ నుండి కొత్త బస్టాండ్ వరకు రెండు వైపులా రోడ్డు విస్తరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. రోడ్డు విస్తరణలో భాగంగా ఆస్తులు కోల్పోయిన వారికి తగిన నష్టపరిహారం చెల్లించాలని కోరారు. కొత్త బస్టాండ్ వద్ద రోడ్డుకు అడ్డుగా ఉన్న జనరేటర్ రూమును తొలగించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ రాజు, నాయకులు పుప్పాల సత్యానారాయణ, సింగం గంగాధర్, వేముల పోచమళ్ళు, బండారి మల్లికార్జున్, వేముల దేవరజం, సిరిపురం గంగారాం, గడాసు భూమన్న, కొత్తకొండ బలన్నా, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధి...

**- జువ్వాడి నర్సింగరావు**

**సూర్య మెట్‌పల్లి**

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తున్నాడని. కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. సోమవారం మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో 19 లక్షల రూపాయలతో చెరువు కట్ట పనులు, 15 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులు, జగ్గాసాగర్ గ్రామంలో మూడు లక్షల రూపాయలతో ముదిరాజ్ సంఘ భవనం, వడ్డెర కాలనీలో 9 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసి ఆయన ప్రారంభించారు. అంతకుముందు



రామలచ్చక్క పేట గ్రామంలో గజ్జుల అపూర్వ గణేష్‌కు మంజూరైన 60000 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే అన్నచందంగా ఉండేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నెరవే ర్చుతూ, రాష్ట్రంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నామని రానున్న రోజుల్లో ప్రభుత్వ పెద్దలతో కోరుట్ల నియోజకవర్గానికి అత్యధిక నిధులు మంజూరు చేయించి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందు ఉంచుతానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, రాములచక్కపేట మాజీ సర్పంచ్ జుంబార్తి కాసిం, లక్ష్మారెడ్డి, గంగాధర్, గణేష్, పిడుగు తిరుపతిరెడ్డి, రవి, రాజారెడ్డి, దిలీప్ గౌడ్, ప్రదీప్ రెడ్డి, జీవన్, మగిడి భూమారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్, సుమన్, నర్సారెడ్డి పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ గ్రామ సమన్వయ కమిటీల ఏర్పాటు

**సూర్య సారంగపూర్**

సారంగాపూర్ మండలంలోని రేచపెల్లి, లచ్చానాయక్ తండ, మ్యాడారం, బీమారెడ్డి గూడెం గ్రామలలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ గ్రామ సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసినట్లు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తేలు రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ పార్లమెంట్ మాజీ సభ్యుడు కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు గ్రామాల్లో సమన్వయ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ నీ బలోపేతం చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో బిఆర్ఎస్ పార్టీ సభ్యులు గెలుపొందే విధంగా కార్యకర్తలు అందరూ కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో జగిత్యాల జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ కమిటీ మాజీ సభ్యులు ఎండబెట్ల ప్రసాద్, సారంగాపూర్ సింగిల్ వీళ్ళు మాజీ అధ్యక్షులు సాగి సత్యం రావు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సాంబారి గంగాధర్, వోడ్నాల జగన్,సమన్వయ కమిటీ సభ్యులు శాతల్ల రమేష్. రాయమల్లు, ప్రభాకర్ రెడ్డి, పురేళ్ళ రాజు,భైరవేణి మహేష్, రాజు, రాజన్న, బందెలా రమేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత

**- జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 35 ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ బి.ఎస్.లతతో కలసి కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు మధుసుధన్, జివాకర్ రెడ్డి, కలెక్టరేట్ ఏఓ హకీమ్ వివిధ జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పాస్టర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య,రాయికల్**



రాయికల్ మండల పాస్టర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికలు పట్టణంలోని జీసస్ నూతన జెరూషలేము చర్చిలో జరిగాయి.ఇట్టి ఎన్నికల్లో మండల అధ్యక్షులుగా దులూరి ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా నిగ హనోక్ (అశోక్)లను ఎన్నుకోవడం జరిగింది. గతంలో అధ్యక్షులుగా వుండి ఇప్పటి వరకు నిస్వార్ధముగా సేవ చేసి,చర్చిల అభివృద్ధి కొరకు కృషి చేసిన దులూరి ప్రసాద్ రెండవ సారి ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నికవడం పట్ల పాస్టర్స్ అభినందించారు.ఈ కార్యక్రమంలో పాస్టరమ్మ జయశీలమ్మ, పాస్టర్‌లు బర్నాబాస్, ఏలీయాజరు, సంతోష్, దేవయ్య, డేనియల్,రాజేష్,డేవిడ్,యోనా, ఎజ్రా,ఎబినేజరు మండలంలోని తదితర పాస్టర్స్ పాల్గొన్నారు.

## తై బజార్ రద్దు చేయాలని ప్రజావాణిలో వినతి

**సూర్య,రాయికల్**



రాయికల్ మున్సిపల్ కేంద్రంలో తై బజార్‌ను రద్దు చేయాలని సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ సత్యప్రసాద్‌కు పట్టణ కాంగ్రెస్ నాయకులు వినతి పత్రాన్ని అందించారు. పట్టణ కేంద్రంలో వివిధ గ్రామాల నుండి రైతులు తాము కష్టపడి పండించిన పంటలను పండ్లను కాయగూరలను విక్రయించేందుకు రాయికల్ రావడం జరుగుతుందని పట్టణ ప్రజలకు నిత్యావసర వస్తువులు అందజేయడంలో మార్కెట్ వ్యాపారులు విశేషంగా కృషి చేయడం జరుగుతుందని,కానీ రాయికల్ మున్సిపల్ అధికారులు తైబజార్ రూపంలో పన్నులు వసూలు చేయడంతో చిరు వ్యాపారులు తీవ్రంగా నష్టపోవడం జరుగుతుందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి తై బజార్ రద్దు చేయాలని వారు వినతి పత్రం ద్వారా కోరినట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,నాయకులు కొయ్యడి మహిపాల్ రెడ్డి,బత్తిని భూమయ్య, ఏద్దండి దివాకర్ రెడ్డి,బత్తిని నాగరాజ్,రాకేష్ నాయక్,కాసవేణి రాజేష్, బాపురపు రాజీవ్,గుమ్మడి సంతోష్,సాయికుమార్,కుశనపెల్లి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మహిళా ఐకాన్ అవార్డు అందుకున్న న్యాయవాది అల్లే వనిత

**సూర్య, రాయికల్**



అతి తక్కువ కాలంలోనే మహిళ న్యాయవాదిగా, మహిళల హక్కులపై అవగాహన కల్పిస్తూ, న్యాయ రంగంలో రాణిస్తున్న రాయికల్ పట్టణానికి చెందిన అల్లే వనితను లంబోదర కల్చరల్ అకాడమీ జాతీయ ఉమెన్ ఐకాన్ అవార్డుకు ఎంపిక చేసారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన అవార్డు స్వీకరణ సమావేశంలో ఆమె అవార్డు అందుకున్నారు. ఇట్టి సందర్భంగా నిర్వాహకులు నక్క అశోక్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించి ప్రతిభ కనబరచడం అభినందనీయమని,నేటి మహిళలకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన న్యాయవాది వనితను ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు.ఎందరో మహిళలు ఆమె ఆదర్శంగా తీసుకో వాలని విద్య, వైద్య, వ్యాపార, వృత్తి వంటి అన్ని రంగాలలో పురుషులతో సమానంగా మహిళలు రాణించాలని ఆయన సూచించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదు

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను దగా చేస్తూ కాలం గడుపుతుందని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. కమాన్ పూర్ ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. అందుకే రాష్ట్రంలో కొనసాగు తున్నది ప్రజా పాలన కాదు అని ఇది దగాకోరు ప్రభుత్వమని బీఆర్ఎస్ నాయకులు అభివర్ణిం చారు. అసెంబ్లీ సమావేశంలో ప్రశ్నిస్తే.. ఏదో మాట్లాడారని అకారణంగా మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ని సస్పెండ్ చేయడం సరైంది కాదన్నారు. ఇంతకీ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఏమి అనుచిత వ్యాఖ్యలు చేశారో మాత్రం




ఎందుకు సంబంధించిన వీడియో విడుదల చేయకుండా సస్పెన్షన్ చేయడం శోచనీయమన్నారు. కమాన్ పూర్ మండలం లో శనివారం సాయంత్రం వాట్సాప్ గ్రూపుల్లో ఆదివారం కమాన్ పూర్ బస్టాండ్ వద్ద మాజీ మంత్రులు కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి ల దిష్టి బొమ్మలను దగ్ధం చేస్తున్నట్లు పోస్టులు పెట్టిన.. ఆ విషయం పోలీసుల దృష్టికి తీసుకెళ్లిన వారు పట్టించుకోకుండా అధికార పార్టీకి పోలీసు శాఖ అడుగులకు మడుగులొత్తేల వ్యవహరిస్తుందని ఆరోపించారు. దిష్టి బొమ్మలు దగ్ధం చేస్తే అదే ప్రతిపక్ష పార్టీలపైన మాత్రం కేసులు పెట్టినట్లు అధికార పార్టీ పై ఎందుకు కేసులు పెట్టడం లేదని ప్రశ్నించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, యూత్ మండల అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్, మహిళ విభాగం అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, జూలపల్లి, సిద్ధిపల్లె మాజీ ఉప సర్పంచులు పోలుదాసరి సాయికుమార్, జాబు సతీష్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, నాయకులు నీలం శ్రీనివాస్, తోడేటి రాజీర్, గుర్రం శంకర్, పొట్ల శంకర్, ఎలబోయిన రామ్మూర్తి లు పాల్గొన్నారు.

# అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని లేకపోతే ఆందోళనను ఉదృతం చేస్తామని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీ ఐ టి యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. జయలక్ష్మి హెచ్చరించారు. సోమవారం పెద్దపల్లి పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద మహా ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తయినప్పటికీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడం లేదని




విమర్శించారు. అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సమస్యల పరిష్కారానికి చొరవ చూపకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఈ బడ్జెట్లో 18 వేల వేతనం ప్రకటించాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఆన్లైన్ పని భారం తగ్గించాలని అన్నారు. మే నెలలో టీచర్లకు హెల్పర్లకు ఒకేసారి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తే పోరాటాలను ఉదృతం చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి వనజారాణి, జి. జ్యోతి, సిహెచ్ సులోచన, రాజనర్సమ్మ కే. శోభ, శ్యామల, ఎస్ రామలక్ష్మి, ఆర్. స్వరూప, టి. కృష్ణ కుమారి, అమృత, వినోద, సిఐటియు నాయకులు ఎర్రవెల్లి ముత్యంరావు, ఎస్ రవీందర్ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

## షీ టీం సేవలపై అవగాహన

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ పాఠశాలలోని విద్యార్థులకు సోమవారం షీ టీం సేవలపై అవగాహన కల్పించారు. ఈవ్ టీజింగ్, హింస, సైబర్ క్రైమ్ లకి ఎవరైనా గురైతే వెంటనే షీ టీం ను సంప్రదించాలని, మహిళల భద్రతపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు,181, 100, దిశ యాప్ సేవల గురించి షి టీం ప్రతినిధులు విద్యార్థులకు వివరించారు. సఖి కేంద్రం ప్రతినిధి మాట్లాడుతూ సైబర్ నేరాలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు ఆ పరిస్థితి వ్యక్తుల నుండి వచ్చే కాల్స్, వాట్సాప్ లింకుల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. అనంతరం గాయత్రి విద్యా సంస్థల కరస్పాండెంట్ అల్లంకి రజిని శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి అవగాహన కార్యక్ర మాలు ఎంతగానో తోడ్పడతాయని వారికి భయం లేని వాతావ రణాన్ని అందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, రజియు ద్దీన్, రమేష్ బాబు, సదానందం, రాజ్ కుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ ఆలయంలో చోరీ

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలం లోని పెద్దకల్వల గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో చోరీ జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు హుండీ పగల గొట్టి డబ్బులు ఎత్తుకెళ్లినట్లు గౌడ సంఘం నాయకులు తెలిపారు. దీనిపై పెద్దపెల్లి పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు.

## గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో నడిచే బీసీ బాలికల బాలుర పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 6,7,8,9 (ఇంగ్లీష్ మీడియం) తరగతులలో ఖాళీ సీట్లలో ప్రవేశం కొరకుదరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బీసీ గురుకుల జిల్లా కోఆర్డినేటర్ మణి దీప్తి సోమవారం తెలిపారు. ప్రవేశాలకు కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ కోసం మార్చి 31 లోపు కుల సర్టిఫికెట్ ఆదాయ సర్టిఫికెట్, ఆధార్ కార్డు బర్త్ సర్టిఫికెట్ ఫోటోతో దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 20న ఉంటుందని, వివరాలకు https://mgtbcadmissions.org ను పరిశీలించాలని పేర్కొన్నారు.

## ఆర్మీ లో ఉద్యోగ సాధనకు ఉచిత శిక్షణ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఆర్మీలో ఉద్యోగ సాధనకు సన్నద్ధమయ్యే అభ్యర్థుల కు ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం తెలిపారు. అగ్నిపథ్ నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులకు మెడికల్ టెస్ట్ ఫిజికల్ టెస్ట్ రాత పరీక్ష నిర్వహించి అర్హత పొందిన అభ్యర్థులకు భోజనం, వసతి తో ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు. రాత పరీక్షలో అర్హత పొందిన విద్యార్థులకు ఈవెంట్స్ కోసం ఉచిత భోజనం, వసతితో పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. అయితే ఈ అవకాశం కేవలం పెద్దపల్లి జిల్లా యువకులకు మాత్రమేనని తెలిపారు. అభ్యర్థులు 01 అక్టోబర్ 2004 నుంచి 01 ఏప్రిల్ 2008 మధ్య జన్మించి ఉండాలని అన్నారు.ఆసక్తిగల యువకులు ఆన్ లైన్ లో అగ్ని పథ్ కు దరఖాస్తు చేసుకొని , దరఖాస్తు చేసుకున్న ఫారం తో నేరుగా జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కార్యాలయంలో రిజిస్టర్ చేసుకోవాలని, వివరాలకు 9440167222,8333044460,9573688952 నెంబర్లలో సంప్రదించాలని పేర్కొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు 96.4 శాతం విద్యార్థులు హాజరు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

సోమవారం జిల్లా లో ఇంటర్ మొదటి సంవత్సరం ఫిజిక్స్,ఎకనామిక్స్ ప్రశాంతం గా జరిగాయని 96.4 శాతం విద్యార్థులు హాజరైనట్టు ఇంటర్మీడి యట్ జిల్లా అధికారి కల్పన తెలిపారు. ఈ పరీక్షకు (5500) మంది హాజరు కావాల్సి ఉండగా, (5304)మంది హాజరు కాగా,(196) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్ ల పంపిణీ

**సూర్య ధర్మారం**



ధర్మారం మండలం నందిమేడారం ప్రాథమికొన్నత పాఠశాల లో పదవ తరగతి చదివి పరీక్షలు రాయబోతు న్న విద్యార్థులకు సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ పెద్దపెల్లి జిల్లా చైర్మెన్ మిట్ట తిరుపతి వైస్ చైర్మెన్ సమంతుల రాజమల్లు అద్వర్యం లో పరీక్షల ఫ్యాడ్లు అందించారు. ఈ కార్యక్రమం లో చైర్మెన్ మిట్ట తిరుపతి మాట్లాడుతూ నేషనల్ చైర్మెన్ డాక్టర్ కొప్పుల విజేయ్ కుమార్ ఆదేశాల మేరకు ఇటువంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు అయన అన్నారు చైర్మన్ ఆదేశానుసరం మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రజలకు వారి హక్కులపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తామని అయన అయన అన్నారు.ఈ కార్యక్రమం లో ప్రధానో పాధ్యాయులు వసంత డైరెక్టర్ హరీష్ గౌడ్ ధర్మారం మండల చైర్మెన్ ఇమిరిశెట్టి శ్రీనివాస్ వైస్ చైర్మెన్ వేల్పుల తిరుపతి పాఠశాల ఉపాధ్యా యులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బోనాల రవీందర్ కు 2025 గౌతమీ స్వర్ణ నంది పురస్కారం ప్రధానం

**సూర్య మంథని**



మంథని మండలం ఎక్లాస్పూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బోనాల రవీందర్ కు2025 గౌతమీ స్వర్ణనంది పురస్కారం లభించింది. హైదరాబాద్ చిక్కడపల్లిలోని ప్రతిష్టాత్మకమైన త్యాగరాయ గాన సభ మెయిన్ హాల్లో జాతీయ స్థాయి ఉగాది పురస్కారానికి ప్రధానోపాధ్యాయులు బోనాల రవీందర్ విద్యా రంగంలో విశిష్ట సేవలు అందించిన కారణంగా గౌతమీ స్వర్ణ నంది పురస్కారం అందజేశారు. ఈకార్యక్రమాన్ని కె ఎన్ డి చారిటబుల్ ట్రస్ట్, విశ్వవిఖ్యాత ఆర్ట్సఅండ్ కల్చరల్ అకాడమీ వారు సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ స్థాయి అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన వ్యక్తులను సాదరంగా, సన్మానలతో సత్కరించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లాలోని ఉపాధ్యాయులు అందరూ అవార్డు పొందిన బోనాల రవీందర్ ను అభినందించారు.

## ప్రతి విద్యార్థి శ్రద్ధతో చదివి పాఠశాలకు గుర్తింపు తేవాలి

**-ఎంఈఓ విజయ్ కుమార్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రతి విద్యార్థి శ్రద్ధతో చదివి పాఠశాలకు మంచి గుర్తింపు తేవాలని కమాన్ పూర్ మండల విద్యాధికారి విజయ్ కుమార్ అన్నారు. సోమవారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ .. నేడు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని అనుభవం గల ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య లభిస్తుందని అన్నారు. పాఠశాలలో రాష్ట్రస్థాయిలో సైతం ఉత్తమ ప్రతిభ కనబరిచారని విజయ్ కుమార్ అన్నారు. నేడు ప్రైవేట్ పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే ప్రముఖ పోటివేటర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో చదివి మంచి మార్కులు సంపాదించాలని ఆమె అన్నారు . పరీక్షల సమయంలో గానీ ఇంట్లో ఉన్న సమయంలో గానీ ఫోను ఉపయోగించే రాదని ఆమె విద్యార్థులకు తెలియజేశారు. వచ్చిన అతిథులకు మెమొంటో అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వాసంతి ఎంపీడీవో లలిత ఎంపీ ఓ భాస్కర్ అలాగే ఉపాధ్యాయులు జి. సరళ రాజేశ్వరరావు , ఈశ్వరయ్య,సతీష్, ఎస్.నంబయ్య, రజిత కుమారి, భరత్ కుమార్, శంకర్ ,మల్లేశ్వరరావు, రమేష్ ,నఫీజ్ అబ్దుల్ బాషా, అబ్దుల్ కలీఖ్ ,రేణుక ,స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

# వలస కార్మికుల పిల్లల చదువును ప్రోత్సహిస్తాం

### - ఎంపిక చేసిన పాఠశాలల్లో ప్రత్యేక తరగతి గది - యజమానులు అందుకు సహకరించాలి

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



వలస కార్మికుల పిల్లల చదువులు ప్రోత్సహిస్తామని, ఇందుకోసం జిల్లాలో ఎంపిక చేసిన పాఠశాలల్లో ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. వలస కూలీల కార్మికుల యజమానులు, మండల విద్యాధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సుమారు 400 మంది వలస కార్మికుల పిల్లలను గుర్తించామని తెలిపారు. వీరందరికీ సమీప పాఠశాలల్లో ప్రత్యేక తరగతి గదిలో బోధిస్తామని అన్నారు. మధ్యాహ్నం భోజనం అందిస్తామని తెలిపారు. మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకుంటామని తెలిపారు. వలస కార్మికుల పిల్లల కోసం ఏర్పాటు చేస్తున్న పాఠశాలల్లో ప్రభుత్వం నుండి అన్ని వసతులు తాము కల్పిస్తామని అన్నారు. ఇటుక బట్టీల యజమానులు పాఠశాల వరకు రవాణా సదుపాయం కల్పించాలని కోరారు. వివిధ రాష్ట్రాల నుండి వలస వచ్చే కార్మికుల పిల్లలు ఈ పాఠశాలలో చదువుకుంటారని, వీరు మరో రాష్ట్రానికి వెళ్లే అవకాశం ఉన్నందున ఇంగ్లీషులో బోధించాలని ఎంఈఓలకు సూచించారు. కార్మికులు ఏ ప్రాంతానికి వెళ్ళినా వారి పిల్లలకు ఆంగ్ల బోధన ఉపయోగ పడుతుందని అన్నారు. కార్మిక పిల్లలకు కావలసిన కనీస సదుపాయాలను యజమానులు సమకూర్చాలని అన్నారు. ఇటుక బట్టీల కార్మికుల పిల్లల కోసం మెడికల్ క్యాంపులు నిర్వహించి ఇమ్యూనైజేషన్ పూర్తి చేయాలని వైద్య అధికారులను ఆదేశించారు. రక్తహీనత పరీక్ష చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ఎం.ఈ.ఓలు, ఇటుక బట్టీల యజమానులు పాల్గొన్నారు.

# పంట చేతికొచ్చే దశలో రైతుల కంట కన్నీరా...

### - బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరు కంటిచందర్

**సూర్య పాలకుర్తి**



నిండు కుండలా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నీటి కరువును తీసుకొచ్చి రైతుల పొట్ట కొడుతుందని పెద్దపెల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామగుండం మాజీ శాసనసభ్యులు కోరకంటి చందర్ ఆరోపించారు. సోమవారం ఆయన తాగు సాగు నీరు కొరకు రైతుల పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వారి కండగా నిలబడి న్యాయం చేసేందుకు గోదావరి నుండి ఎర్రవెల్లి వరకు పాదయాత్రను చేపట్టారు. ఈ పాదయాత్రలో భాగంగా ఆయన మండలంలోని బసంత నగర్ రాజీవ్ రహదారి వద్ద తనకు మద్దతుగా వచ్చిన బిఆర్ఎస్ శ్రేణులను మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే మోసం దగాని అన్నారు. కెసిఆర్ హయాములో రైతులు మూడు పంటలు పండించుకుని కంటి నిండా నిద్రపోయారని అన్నారు. పంట చేతికొచ్చిన ఈ సమయంలో రైతుల కంట కన్నీరు కనబడుతుందని కోరుకొండ చందర్ ఆరోపించారు . టిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల కొరకు ప్రాజెక్టుల నిర్మాణాన్ని చేపట్టి అండగా నిలిచిందన్నారు కాళేశ్వరాన్ని నిర్మించి రైతులకు నీళ్లు ఇచ్చిందని అన్నారు. కెసిఆర్ మీద కోపంతో కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరాన్ని ఎండబెట్టిందని రైతుల నోట్లో మట్టి కొడుతుందని ఆయన దుయ్యబట్టారు. పాలకుర్తి మండలంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల అప్పుడు రైతులకు సాగునీరుస్తాం అని అధికారంకు వచ్చిన ఈ ప్రాంతపు శాసనసభ్యులు ఇప్పుడు రైతులు పడుతున్న కష్టాలకు సమాధానం చెప్పాలని కూర్కటి చంద్రుడు డిమాండ్ చేశారు. కాగా కోరు కంటి చందర్ పాదయాత్రకు మండలం నుండి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ శ్రేణులు మాజీ ప్రజాప్రతినిధులు మహిళలు యువకులు హాజరయ్యారు. ఈసాలతక్కలపెల్లి నుండి వచ్చిన మహిళలు  చందర్ కు మంగళ హారతులతో స్వాగతం పలికారు అలాగే బసంత నగర్ నుండి కూడా పెద్ద ఎత్తున మైనారిటీ నాయకులు మహిళలు ఆయనకుమంగళ హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. మండలం నుండి అనేక మంది కార్యకర్తలు గోదావరి నది వద్దకు వెళ్లి పాదయాత్రలో చందర్ తోడుగా నడిచారు. అలాగే టోల్గేట్ వద్ద జీడి నగర్ మాజీ ఎంపీటీసీ బండారి శ్రావణి కిరణ్ నేతృత్వంలో కూడా జిల్లా అధ్యక్షుడికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ముల్కల కొమురయ్య సర్వర్ పాషా, ముత్యం సంతోష్ ఎండి హుస్సేన్ సుదర్శన్, కూరగాయల రాజేష్ బండి శీను, ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్ల ఆమోదం

### - సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ రోజు - బీసీలకు అండదండ కాంగ్రెస్ ప్రభుత్వం

### - కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ అంశాల్లో 42% రిజర్వేషన్లు కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బిల్లును శాసన సభ ఏకగ్రీవంగా ఆమోదించడం సువర్ణ అక్షరాలతో లిఖించ దగ్గ రోజు అని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ అంశాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల పక్షపాతిగా వ్యవహరిస్తున్నదని ఇందుకు నిదర్శనం ఈ బిల్లు ఆమోదం లభించడ మేనని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి బీసీల లెక్క తేల్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు. అనేక ఏళ్ల నుంచి బీసీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. కులగనన సర్వే వల్ల తెలంగాణలో బీసీల లెక్క తేలిందని, రాష్ట్రంలో 56.36% మంది బీసీలు ఉన్నారని చెప్పారు. వారికి 42% రిజర్వేషన్లు ఇచ్చేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిల్లును ప్రవేశపెట్టారని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీ బిల్లును కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో పెట్టిందని, ఈ ప్రక్రియను గత ఏడాది ఫిబ్రవరి 4 నుంచి ఈ ఏడాది ఫిబ్రవరి 4వ తేదీ వరకు పూర్తి చేసిందని రాజేందర్ రావు చెప్పారు. ఇందుకోసం ప్రతి ఏటా ఫిబ్రవరి 4న రాష్ట్రంలో సోషల్ జస్టిస్ డే నిర్వహించేలా ముఖ్యమంత్రి ఆదేశాలు ఇవ్వడం అభినందనీయమని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.

# విద్యార్థులకు కళ్ళద్దాల పంపిణీ

**సూర్య, హుజురాబాద్**




హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థిని విద్యార్థులకు కళ్లద్దాల పంపిణీ కార్యక్రమం జరిగినట్లు హుజురాబాద్ డిప్యూటీ డిఎం, హెచ్ ఓ డాక్టర్ చందు తెలిపారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలో రాష్ట్రీయ బాల్య స్వస్థ్య కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థిని విద్యార్థులకు గతంలో పరీక్షలు నిర్వహించిన వారికి కళ్లద్దాలను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. హుజురాబాద్ డివిజన్ ప్రాంతంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదివే గతంలో పరీక్షలు నిర్వహించుకున్న పిల్లలందరికీ అద్దాల పంపిణీ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శోభారాణి, పలువురు పాఠశాల ఉపాధ్యాయులు, వైద్యారోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో రోడ్డు దాటుతుండగా వాహనం వేగంగా వచ్చి ఢీ కొనడంతో నేదునూరు గ్రామానికి చెందిన ఎలగందుల లచ్చవ్వ అనే మహిళ మృతి చెందింది. ఎల్ఎండి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కేసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

**సూర్య మల్యాల**



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలపై మల్యాల మండల కేంద్రంలోని బ్యాక్ చౌరస్తా వద్ద సోమవారం బి ఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి  క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగం శ్రీనివాస్, నూకపల్లి సింగల్ విండో చైర్మన్ మధుసూదన్ రావు, మాజీ సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి, మిట్టపల్లి దశరథం, పూడూరు చందు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పది విద్యార్థుల వీడ్కోలు సమావేశం

**- ఆటపాటలతో అలరించిన విద్యార్థుల నృత్యాలు**

**సూర్య గంభీరావుపేట**



ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి.. ఇక్కడే కలిశా ము, చదువులమ్మ చెట్టు నీడలో వీడలేమంటూ, వీడిపో మంటూ స్టూడెంట్ నంబర్ వన్ సినిమా తరహాలో పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు. గంభీరావుపేట మండలం లింగన్నపేట జెడ్ పీ హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో సోమవారం పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం వేడుకలా నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు సంటి గంగారాం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా సంటి గంగారాం మాట్లాడతూ పట్టుదలతో చదివి ఆదర్శంగా నిలవాలన్నారు. ప్రతి సంవత్సరం ఎంతో మంది విద్యా ర్థులు ఈ స్కూల్ నుంచి వెళ్తూ ఉంటారని ఎంతోమంది ఉత్తీర్ణత సాధించి మంచి మార్కులతో మంచి ర్యాంకులు తీసుకొచ్చే విధంగా కృషి చేస్తున్నా మన్నారు. విద్యార్థులు అందరూ పరీక్షలన్నీ ముగించుకొని వారు వెళుతున్న ప్పుడు తమకు చాలా బాధగా ఉంటుందని విద్యార్థుల మీద వారి ప్రేమను వ్యక్తపరిచారు. అలాగనే విద్యార్థులు వారి ఉపాధ్యాయులపై ఎంతో కాలం నడిచిన ఈ అనుబంధాన్ని మరవలేక పోతున్నామని ఎంత స్థాయికి వెళ్లిన తమ గురువుల్ని గుర్తుపెట్టుకుని గురువులను తల ఎత్తుకునే విధంగా గొప్ప స్థాయికి వెళ్తామని విద్యార్థులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**- క్షతగాత్రులను తన సొంత వాహనంలో ఆసుపత్రికి తరలింపు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



శంకరపట్నం మండలం మొలంగూర్  క్రాస్ రోడ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను చూసి కాంగ్రెస్ నాయకుడు అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్  నరేందర్ రెడ్డి చలించిపోయారు.. కరీంనగర్ నుండి వర్ధన్నపేట వెళ్తున్న నరేందర్ రెడ్డి  ప్రమాదంలో గాయపడ్డ మొలంగూర్ గ్రామానికి చెందిన దండు కొమురయ్యను, డానియల్ ను తన సొంత వాహనంలో హుటాహుటిన హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నాడు..కొమురయ్య నడుపుతున్న మోటార్ సైకిల్ ను పెద్దపల్లి నుండి వరంగల్ వైపు వెళ్తున్న డానియాల్ అనే వ్యక్తి రాయల్ ఇన్ ఫీల్డ్ వాహనంతో బలంగా ఢీకొట్టాడు. బైకును వెనుక  నుండి ఢీకొనడంతో దండు కొమురయ్య తలకు, కుడి కాలుకు దెబ్బ తగలడంతో ఒక్కసారిగా కింద పడడంతో కరీంనగర్ నుండి వర్ధన్నపేటకు వెళ్తున్న నరేందర్ రెడ్డి, క్షతగాత్రులను హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

### పారమిత లిటిల్ జీనియస్ పాఠశాలలో
# ఘనంగా “ఆరంబ్” వార్షికోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మంకమ్మతోటలోని పారమిత లిటిల్ జీనియస్ పాఠశాలలో “ఆరంబ్” అనే పేరుతో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి వేడుకలను పారమిత, ఎక్స్ ప్లోరికా విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాద రావు ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ప్రకృతికి మానవాళికి మధ్య ఉన్న బంధాన్ని తెలపే నృత్య ప్రదర్శన, జంతువుల గొప్పతనం తెలిపే నృత్య ప్రదర్శన, ప్రకృతి యొక్క గొప్పతనాన్ని తెలపే ప్రదర్శన, అందమైన ప్రకృతిని మనం ఏవిధంగా చిన్నాభిన్నం చేస్తూ, ఎలాంటి కష్టాలు కొని తెచ్చుకుంటున్నామో కళ్ళకు కట్టినట్లు చిన్నారులు తమ నృత్య ప్రదర్శన ద్వారా చూపించి, వాటికి తరుణోపాయాలను తమ నృత్య ప్రదర్శనల ద్వారా వివరించి అందరి మనసులను ఆకట్టుకున్నారు. చిన్నారులు సృజనాత్మకత నైపుణ్యంతో చేసిన ప్రదర్శనలు, ధారాళంగా మాట్లాడిన వైనం, చిన్నారుల ఆత్మ స్థైర్యం అందరినీ మంత్ర ముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ఇనుగంటి ప్రసాద రావు మాట్లాడుతూ విద్యార్థులు కాలంతో పోటీ పడుతూ, సాంస్కృతిక, నైతిక విలువలను పెంపొందించుకుంటూ, ప్రస్తుత సమాజాన్ని అర్థం చేసుకొంటూ, అందమైన ప్రకృతిని మనం ఎలా కాపాడుకోవాలి, భవిష్యత్తులో ఎలాంటి కష్టాలు రాకుండా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో చిన్నారులకు కొన్ని సలహాలు సూచనలు ఇచ్చారు. నేటి సమాజానికి విలువలతో కూడిన విద్యను అందిస్తూ ఆ క్రమంలో పిల్లలకు తల్లిదండ్రులు ఇవ్వవలసిన మానసిక ప్రోత్సాహం గురించి తగిన సలహాలు సూచనలు ఇస్తూ, విద్యార్థుల కృషిని అభినందించి అన్ని రంగాలలో విజయం సాధించాలని పిలుపునిచ్చా రు. ఇట్టి వార్షికోత్సవ వేడుకలు విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను, సృజనాత్మకతను, సాం స్కృతిక నైపుణ్యాలను పెంపొందించేలా చేస్తుంది అంటూ చిన్నారులను ఆశీర్వదించారు. ఇట్టి వార్షికోత్సవ కార్యక్రమానికి సహకరించిన తల్లి దండ్రులకు ప్రత్యేక క్రతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, టి.యస్వి. రమణ, వినోదరావు, రాకేశ్ ప్రసాద్, ప్రాచీ, వి.యు.ఎం. ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపా ధ్యాయులు కవిత ప్రసాద్, బాలాజీ, ప్రశాంత్, శ్రీకర్, శర్మిష్ట, గోపీకృష్ణ, సమన్వయకర్తలు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.







# సజ్జనార్‌ను తొలగించైనా విగ్రహాలను ఆవిష్కరించాలి
## - దళిత ఎమ్మెల్యేకు భాద్యత లేదా..? సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బి. ప్రసాద్

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

తిమ్మాపూర్ మండల కేంద్రం ఆర్టిసి బస్టాండ్ ముందర గత రెండేళ్ల క్రితం ఏర్పాటు చేసినటువంటి అంబేద్కర్, జగ్జీవన్ రాంలకు సంబందించిన మహనీయుల విగ్రహాలకున్నటువంటి ముసుగులను తీసివేయటకు అడ్డుగా ఉన్న ఆర్ టి సి ఎండి సజ్జనార్ ను ఆశాఖ నుండి తొలగించైనా విగ్రహాలను ఆవిష్కరించాలని, లేదంటే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేస్తామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బి. ప్రసాద్ అన్నారు. తిమ్మాపూర్ మండ కేంద్రంలో ఏర్పాటు చేసిన విగ్రహాల ముసుగులు తొలగించడంలో జరుగుతున్న నిర్లక్ష్యంపై మండలంలోని రాజకీయ, ప్రజా సంఘాలు, కుల సంఘాల ఆధ్వర్యంలో ఏర్పడిన జేఏసి పక్షాన జరుగుతున్న 8 రోజు రిలే నిరాహర దీక్షల సందర్భంగా సోమవారం సిపిఎం నాయకులతో పాటుగా ఆశా వర్కర్స్ మండల కమిటీ సభ్యులు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ప్రసాద్,సిపిఎం జిల్లా కార్యదర్శి సుంకర సంపత్‌తో కలిసి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంతోమంది పెద్దమనుషులకు సంబందించిన విగ్రహాలను ఏర్పాటు చేసినప్పుడు రాని సమస్యలు తిమ్మాపూర్‌లో ఏర్పాటు చేసిన విగ్రహాలకు మాత్రమే రావడమేంటని ప్రశ్నించారు. ఆర్టిసికి సంబందించిన ఎన్నో ఆస్తులు ఆక్రమనకు గురవుతున్నాయని వాటిని పట్టించుకునే వ్యవస్థ లేదుగని ఈ మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేసిన విషయంలో ఎందుకు ఇంత పట్టింపు చేస్తున్నారని అన్నారు. ఆర్టిసి ఎండి సజ్జనార్ మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు వ్యతిరేకమా, అనుకూలమా స్పష్టం చేయాలని డిమాండ్ చేసారు. వ్యక్తిగత బేషజాలతో భారత రాజ్యాంగ మూలపురుషులకు సంబందించిన విగ్రహా ముసుగులను తొలగించడంలో సజ్జనార్ కున్నటువంటి ఆలోచన విదానాన్ని తెలపాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వ పరిధిలో పనిచేసే అధికారి సజ్జనార్‌ను ప్రభుత్వం కంట్రోల్ చేస్తుందా..? సజ్జనార్ ప్రభుత్వాన్ని కంట్రోల్ చేస్తున్నారా..? అని ప్రశ్నించారు. విగ్రహాల ముసుగులు తొలగించే ప్రక్రియపై ఏప్రిల్ 2వ తేదీలోగా ప్రభుత్వం నుండి గానీ,ఎమ్మెల్యే కవ్వపల్లి సత్యనారాయణ నుండి గానీ ఒక నిర్ధిష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేసారు. అంతకుముందు సంఘీభావం తెలిపిన ఆశా వర్కర్స్ కూడా ముసుగులు తొలగించే భాద్యత స్థానిక ఎమ్మెల్యే నే తీసుకోవాలని డిమాండ్ చేసారు. పర్లపెల్లి మాజీ ఉప సర్పంచ్ సూరం మహేందర్ రెడ్డి,టీఆర్ఎస్ మండల కార్యదర్శి పింగిలి నరేందర్ రెడ్డి, మర్రి సది యాదవ్, పాశం సంపత్ రెడ్డి, ఎల్కపల్లి పర్శరాములు, ఎల్కపల్లి స్వామి, ఎడ్ల భూంరెడ్డి లు సంఘీభావం ప్రకటించగా జేఏసి నాయకులు దుంద్ర రాజయ్య, మాతంగి శంకర్,సుగుర్తి జగదీశ్వరాచారి, వంతడుపుల సంపత్,అంబాల సతీష్, కనకం రాములు, పార్నంది జలపతి,కోయడ మురళి, సంగుపట్ల మల్లేశం,వడ్లూరి శంకర్, నేదునూరి గంగరాజం,అడిచర్ల తిరుపతి,ఆవునూరి రమేష్, మంద మల్లయ్య,గొల్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.




## 6వ రోజుకు చేరిన రిలే దీక్షలు

**సూర్య, వీణవంక**

మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వీణవంక ఎమ్మార్వో కార్యాలయం ముందు 6వ రోజు నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్స్ ఫలితాలకు వర్గీకరణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన దీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వీణవంక అధ్యక్షులు మోరె అరుణ్ మాదిగ, రుద్రారపు రామచంద్రం మాదిగ, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లాల ఇంచార్జీ అంబాల మధు నయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసారపు అశోక్ మాదిగ, ఎమ్మార్పీఎస్ వీణవంక గ్రామ శాఖ అధ్యక్షులు డాక్టర్ సమ్మన్న, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వంతడుపుల సమ్మయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రాచపల్లి కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అంబాల మల్లేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వడ్డేపల్లి కొమురయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అంబాల లింగయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ రెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

**NOTICE**
**IN THE COURT OF THE HON'BLE ADDL SENIOR CIVIL JUDGE AT KARIMNAGAR**
**I.A. NO.248 OF 2024**
IN
**O.S.NO.54OF 2012**

Between:-
**Dekonda Rajender..**
PETITIONER/PLAINTIFF
AND
**Dekonda Muninder & Others...**
RESPONDENTS/DEFENDANTS

To,
1. Mamidala Srinivas s/o Late Thirupathi Age: 58 yrs Occ:
2. Mamidala Ramesh s/o Late Thirupathi Age: 56 yrs Occ:
3. Mamidala Raju s/o Late Thirupathi Age: 54 yrs Occ:
4. Mamidala Aruna Sri D/o Late Thirupathi Age: 52 yrs Occ:
5. Mamidala Karuna Sri s/o Late Thirupathi Age: 49 yrs Occ:

R/o: H.No. 7-2-12 & 13, Flat No. 201, SRR Heights, Mankammathota,Karimnagar,
Respondents/Proposed Defendants No. 6 to 10

Take notice that the above petition is filed to implead you the above addressee in to suit proceedings as Defendants No. No. 6 to 10 as necessary parties as you are Legal heirs of Late Mamidala Rajeshwari, which is filed for partition and this notice is published by the order of the court, as you are avoiding to receive notice's intentionally.

The above matter is posted on **28-03-2025** for your appearance and Counter either personally or through counsel, otherwise the matter will be decided according to law in your absence.

// BY ORDER OF THE COURT //
**Kandula Arun Kumar**
**Advocate, Karimnagar.**

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## ఇంటి వద్దకే రాములు వారి తలంబ్రాలు
**- ఆర్టీసీ ఆర్. ఎం. బి. రాజు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



భద్రాచలంలో ఈ సంవత్సరం ఏప్రిల్ 6న జరగబోవు శ్రీ సీతా రాముల వారి కల్యాణాన్ని పురస్కరించుకొని అక్కడకు వెళ్లలేని భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ కార్గో ద్వారా సీతారాముల కల్యాణ తలంబ్రాలను ఇంటి వద్దకే పంపించే ఏర్పాటు చేయడం జరిగిందని కరీంనగర్ టీ జి ఎస్ ఆర్ టి సి రీజినల్ మేనేజర్ బి.రాజు తెలిపారు. ఇందుకుగాను ఒక్కొక్క ప్యాకెట్‌కు 151/- రూపాయలు ఆన్లైన్ లేదా అన్ని బస్టాండ్ కార్గో సెంటర్లు మరియు ఏజెంట్ కౌంటర్ల వద్ద గాని బుక్ చేసుకోవచ్చని అన్నారు. కావున ప్రజలందరూ స్వామివారి కళ్యాణ తలంబ్రాల ద్వారా సీతారామ స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఇట్టి తలంబ్రాలు బుకింగ్ కొరకు భక్తులు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు:కరీంనగర్:9154298581 RME, కరీంనగర్:9154298562, గోదావరిఖని:9154298554,హుస్నాబాద్: 9154298673,హుజురాబాద్:9154298559,మంథని:9154298554, జగిత్యాల:7780250439,కోరుట్ల:9154298572,మెట్‌పల్లి:9154298574,సిరిసిల్ల:9154298576,వేములవాడ:9154298574 నెంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు.

## ఘనంగా సంకటహర చతుర్థి పూజలు
**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



సంకటహ్రార చతుర్థి సందర్భంగా సోమవారం కరీంనగర్ మండలం నగునూర్‌లోని పరివార సమేత దుర్గాభవానీ దేవాలయంలోని లక్ష్మి గణపతికి ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఘన పూజలు జరిగాయి. స్వామి వారలకు విశేష అభిషేకం, ఫలపంచామృతాభిషేకం, విశేష హారతి పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ పూజల్లో భక్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల పొలంబాట
**సూర్య కరీంనగర్ టౌన్**



ఆచంపల్లి సెక్షన్‌లో ఆచంపల్లి గ్రామంలో పొలంబాట కార్యక్రమంలో రైతులతో పర్యవేక్షక ఇంజినీర్ మేక రమేష్ బాబు, డివిజనల్ ఇంజినీర్ ఎం తిరుపతి,ADE సత్యనారాయణ, శీలం ప్రశాంత ,ఏఈలు తోట రామ్మోహన్ సబ్ ఇంజనీరు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ హుజురాబాద్ కోసం సహకరించండి
**- కమిషనర్ సమ్మయ్య**

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపల్ పరిధిలో పారిశుధ్యం, పరిశుభ్రత సక్రమంగా ఉండేందుకు మున్సిపల్ సిబ్బందికి ప్రజలు సహకరించా లని, తద్వారా హుజురాబాద్‌ను స్వచ్ఛ హుజురాబాద్‌గా మార్చడానికి తోడ్పడాలని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని 22వ వార్డులో స్వచ్ఛ సర్వేక్షన్-2025 కార్యక్రమం కింద పారిశుధ్యంపై వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని ప్రజలు చెత్తను రోడ్లపై వేయకుండా పరిసరాల పరిశుభ్రతను కాపాడాలని, చెత్తను సిబ్బందికి అందించాలని అన్నారు. మున్సిపల్ అందించే తడి, పొడి చెత్త డబ్బాలను ఉపయోగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు పైళ్ళ వెంకట్ రెడ్డి, సామాజిక సహాయకర్త, సేవ్ ద ట్రీ అధ్యక్షులు వర్దినేని రవీందర్ రావు, సానిటరీ ఇన్స్పెక్టర్ యం. కిషన్ రావు, సానిటరీ జవాన్ రొంటాల సుధీర్, మెప్మా సిఎల్ ఆర్పి, ఆర్పి జె. రమాదేవి, వార్డు ప్రజలు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## నిధుల విడుదల కోసం ఆందోళన వద్దు
**- వి. ప్రణవ్ బాబు**

**సూర్య, హుజురాబాద్**



దళిత బంధు రెండో విడత నిధుల విడుదల విషయంలో లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హుజురాబాద్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. సోమవారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రణవ్ బాబును దళిత బంధు లబ్ధిదారులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి ఆంక్షలు లేకుండా సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులతో మాట్లాడి నిధుల విడుదలకు కృషి చేశామని, గతంలో జరిగిన అవకతవకలకు ఎలాంటి అవకాశం లేకుండా పకడ్బందీగా అమలు చేస్తున్నామని, దళారి వ్యవస్థకు అవకాశం లేకుండా అమలు చేస్తున్నామని, దీనిపై ఇప్పటికే సంబధిత అధికారులకు సూచనలు చేశామని తెలిపారు. దీంట్లో భాగంగా డైరీ ఫార్మ్ యూనిట్ లబ్దిదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వేగంగా పరిష్కార మార్గం చూపాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లతో కలిసి కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 253 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి కిరణ్, ప్రఫుల్ దేశాయి, మున్సిపల్ కమిషనర్ చాహత్ భాజ్ పాయి, ఆర్డీఓలు రమేష్, మహేశ్వర్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ స్థలం విషయంలో న్యాయం చేయండి

**- ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన దేవాలయ కమిటీ బాధ్యులు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తిమ్మాపూర్ మండలం అలుగునూర్ (ప్రస్తుతం కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్) పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయానికి సంబంధించిన స్థలం విషయంలో తగిన న్యాయం చేయాలని కోరుతూ సోమవారం రోజున శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ ధర్మకర్తల సేవా సమితి అధ్యక్షులు చిందం నరసయ్య, ప్రధాన కార్యదర్శి బొంతల కళ్యాణ్ చంద్ర లు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. అలుగునూరు విద్యుత్ ఉపకేంద్రం ప్రహరీ గోడ నిర్మాణం కోసం దేవాలయ కి సంబంధించిన కొంత భూమిలో పునాది వేసి , కాంపౌండ్ నిర్మాణం చేయడానికి మార్కింగ్ చేశారని, దేవాలయ గుడిని అనుకుని చేపట్టాలన ుకుంటున్న ప్రహరీ గోడ నిర్మాణం వల్ల దేవాలయానికి అనేక ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారు. దేవాలయానికి ఉన్న ప్లాన్ ప్రకారం స్థలాన్ని విడిచిపెట్టి , విద్యుత్ సబ్ స్టేషన్ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు ప్రజావాణిలో అధికారులను కోరారు . అనంతరం దేవాలయ స్థల సమస్య పరిష్కరిం చాలని కోరుతూ కరీంనగర్ పార్లమెంటు సభ్యులు , కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ , మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ , టీఎస్ ఎన్పీడీసీఎల్, ఎస్ . ఈ, అలుగునూర్ సబ్ స్టేషన్ ఏ .ఈ కార్యాలయంలో వినతి పత్రాలు సమర్పించినట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు.

# అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలి

**-ప్రజావాణి లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

ప్రజావాణిలో వచ్చే అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియం లో సోమవారం ప్రజావాణి నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులను కలెక్టర్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అర్జీలు తీసుకుని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు 49, సిరిసిల్ల మున్సిపల్ కు 11, ఉపాధి



కల్పన శాఖకు 6, జిల్లా సంక్షేమ అధికారికి 5, విద్యాశాఖ కు 4, సర్వే శాఖ, చందుర్తి ఎంపీడీఓ కార్యాలయం, ఎస్డీసీకి మూడు చొప్పున,నీటి పారుదల శాఖ, వేములవాడ మున్సిపల్, సెస్ కార్యాలయానికి రెండు చొప్పున, కార్మిక శాఖ, ఇంటర్మీడియట్ శాఖ, రిజిస్ట్రేషన్ శాఖ, అటవీ శాఖ, ఎస్పీ ఆఫీస్, ఎస్సీ కార్పొరేషన్, ఎంపీడీవో ముస్తాబాద్, కోనరావుపేట, గిరిజన అభివృద్ధిశాఖ, జిల్లా వైద్యాధికారి, డీపీఆర్ఈ, డీఎం ఆర్టీసీ సిరిసిల్ల, ఈడీఎం, హౌంద్లూమ్ అండ్ టెక్స్టైల్స్, జిల్లా పంచాయతీ అధికారి, దేవాదాయ శాఖ, ఎక్సైజ్ శాఖకు ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 113 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.ప్రజావాణిలో డీఆర్డీఓ శేషాద్రి, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే లో బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్.**

**సూర్య జగిత్యాల**



బాధితుల సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ డే లో ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జిల్లాలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 14 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడారు. వారి సమస్యలను పరిశీలించి ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి, సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# ఉద్యోగుల సేవలు అభినందనీయం



**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి - టీజీవో డైరీ ఆవిష్కరించిన కలెక్టర్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లాలో పలు ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు అమలు చేయడంలో అన్ని కేటగిరీలకు చెందిన ఉద్యోగుల సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.తిమ్మాపూర్ మండలం ఎల్.ఎం.డి కాలనీలోని సూపరింటెండెంట్ ఇంజనీర్, నీటిపారుదల సర్కిల్ కార్యాలయంలో తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి కలెక్టర్



హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఎన్నికలు నిర్వహించడం, సర్వే, ప్రభుత్వ పథకాల అమలు వంటి కీలకమైన బాధ్యతలను ఇక్కడి ఉద్యోగుల సహకారంతో విజయవంతంగా పూర్తి చేసామని అన్నారు. ఏ ప్రభుత్వ కార్యక్రమమైనా విజయవంతంగా అమలు చేయడంలో జిల్లా ఉద్యోగులు ముందు వరుసలో ఉంటారని తెలిపారు. ఉద్యోగులు సేవా దృక్పథంతో, అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. ఎన్నికల విధుల్లో మహిళా ఉద్యోగులు సైతం రాత్రింబవళ్లు కష్టపడి పని చేశారని కొనియాడారు. ఉద్యోగుల సమస్యలు ఏమైనా ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ నిర్దేశించిన పనిని పూర్తి చేయడంలో ఉద్యోగులు ముందు వరుసలో ఉన్నారని అన్నారు. ప్రభుత్వ పథకాల అమలును ఉద్యోగుల సహకారంతో విజయవంతంగా పూర్తి చేశామని తెలిపారు. ప్రభుత్వం పలు శాఖల్లో పోస్టులను భర్తీ చేసిందని, మొదటి తారీకు జీతాలు ఇస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధుల సహకారంతో జిల్లాను మరింత ముందుకు తీసుకెళ్దామని అన్నారు.అనంతరం తెలంగాణ ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఏ.సత్యనారాయణ, టీజీవోస్ జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్, ప్రధాన కార్యదర్శి అర్ర రవీందర్ రెడ్డి, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర నాయకులు శ్యామ్, లక్ష్మణరావు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి.

**- కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రజావాణి అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మురుగు నీరు వెళ్లేందుకు పరిష్కారం..

**- తాత్కాలిక కాల్వ ఏర్పాటు. - కృతజ్ఞతలు తెలిపిన కాలని వాసులు**

**సూర్య మెట్పల్లి:-**

పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు విస్డం స్కూల్ ముందు రాంనగర్ కాలనీలో మురికి కాలువ లేకపోవడంతో ఖాళీ స్థలంలో మురుగు నీరు నిలిచి దుర్గంధం వెదజల్లడమే కాకుండా, దోమల వల్ల వ్యాధుల బారిన పడుతున్నామని కాలనీవాసులు (సూర్య దినపత్రిక) విలేఖరికి తమ గోడు వివరించగా ఈ నెల 17 వ తేదీ సోమవారం (సూర్య దినపత్రిక) లో మురుగు నీరు వెళ్లేందుకు కాల్వ ఏది..? అనే వార్త కథనం ప్రచురితం కావడంతో స్పందించిన మున్సిపల్ అధికారులు కాలనీలో పలు గృహాల నుండి ఖాళీ స్థలంలోకి వస్తున్న నీటిని నివారించేందుకు కాలనీలో ఇంకుడు గుంత ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించారు. దీంతో త్వరగా స్పందించి మురుగు నీటిని నివారించినందుకు కాలని వాసులు అధికారులకు,తమ కాలని



8 సూర్య

మురుగు నీరు వెళ్లేందుకు కాల్వ ఏది..?

- ఇబ్బందులు పడుతున్నా ప్రజలు - పరిష్కారం చూపాలని వేడుకోలు..



సమస్యను సూర్య దినపత్రిక లో ప్రచురించినందుకు సూర్య విలేఖరి కి కృతజ్ఞతలు తెలిపారు.

**సూర్య ఎఫెక్ట్**

# ఉద్యోగ భద్రత లేని ఆశలు.

## - తహసీల్దార్ కార్యాలయం ముందు ఆశ కార్యకర్త ధర్నా

**సూర్య చిగురు మామిడి**

చిగురు మామిడి తహసీల్దార్ ఆఫీస్ ముందు ఆశా కార్యకర్తలు ధర్నా చేపట్టడం జరిగింది. ధర్నా అనంతరం నాయబ్ తహసీల్దార్ స్వరూప రాణి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆశాలకు 18,000 ఫిక్స్ వేతనం ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐసౌకర్యం కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ఆశా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారెళ్ళ శ్రీలత హాజరై మాట్లాడుతూ 19సంవత్సరాల నుంచి పిక్సుడు వేతనం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆశల తో వెట్టి చాకిరి చేయించుకుంటున్నది. ఏ ఎన్ సి, గౌట్ డెలివరీ టార్గెట్ లు పెట్టి మానసికంగా ఆశలను



హింసిస్తున్నారు. ఉద్యోగ భద్రత లేదు, పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించలేదు.ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వము తాము అధికారంలోకి వస్తే ఆశలకు పిక్స్ వేతనం ఇస్తాం అన్నారు.మా సమస్యలు పరిష్కరిస్తామన్నారు.కానీ నేటికీ పరిష్కారం కాలేదు.అందుకని అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆశలకి 18,000లుఫిక్స్ వేతనం ఇవ్వాలని,పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని,50లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలని, 50వేలు మట్టి కర్చులు ఇవ్వాలనీ, ఏ ఎన్ ఎం ట్రైనింగ్ చేసిన ఆశలకు ఏ ఎన్ ఎం ప్రమోషన్ ఇవ్వాలని, 2023 సెప్టెంబర్25 15రోజుల తమ్మే సందర్భంగా ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలి.ఇంకా తదితర డిమాండ్లను పరిష్కరించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు నాగెల్లి పద్మ, కార్యదర్శి బోయిని ప్రియాంక, నాయకులు అంజలి, కవిత, కమల, సరోజన, సునీత, శోభ, లింగవ్వ, సరోజన, సాహిదవేగం తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సిబ్బందికి చీరలు పంపిణీ చేసిన మార్కెట్ చైర్మెన్

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో పనిచేస్తున్న మహిళా సిబ్బందికి హెూలీ పండుగను పురస్కరించుకొని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పుల్లూరి స్వప్న సదానందం చీరలు పంపిణీ చేశారు ఆమె మాట్లాడుతూ హెూలీ పండుగను పురస్కరించుకొని తమ కార్యాలయంలో పనిచేస్తున్న తోటి మహిళా సోదరిమణులకు చీరలు పంపిణీ చేయడం తనకు చాలా ఆనందంగా ఉందని అన్నారు మహిళ సోదరీమణులకు ఏ సమస్యలున్న తన దృష్టికి తీసుకువస్తే మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు ల సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ సెలక్షన్ గ్రేడ్ సెక్రెటరీ ఆర్ మల్లేశం, ద్వితీయ శ్రేణి సెక్రెటరీ ఎస్ రాజు మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు

## పౌల్ట్రీ ఫార్మ్ బాల కార్మికులకు వైద్య పరీక్షలు.

### - కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాలతో.

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండల కేంద్రంలోని పాంబండ వద్ద గల శ్రీ సాయి పౌల్ట్రీ ఫామ్ లో బీహార్ నుండి వలస వచ్చి బ్రతుకుతెరువుతో పని చేస్తున్నటువంటి చిన బాల కార్మికులకు, చిన్నారులకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు మండల విద్యాధికారి పావని సూచనల ప్రకారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో డాక్టర్ ఏంజెల్ ప్రిసీల, డాక్టర్ గిరిజ లు సోమవారం వైద్య పరీక్షలునిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల ఎత్తు, బరువు, జబ్బు చుట్టుకొలత, వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారికి అవసరమైన మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ చంద్రకళ, ఏఎన్ఎం స్వరూపారాణి, సిఆర్పి బెజ్జంకి ఆంజనేయులు, అంగన్వాడీ టీచర్లు ధనలక్ష్మి, అనురాధ, వైద్య సిబ్బంది వీరేశం పాల్గొన్నారు.

## చకిలం స్వప్నకు లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు

**సూర్య కరీంనగర్ టౌన్**



హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం భవనంలో రోజా క్రియేషన్స్ వారు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు. అందులో వివిధ రకాల విశిష్ట సేవలు అందిస్తున్న కళాకారులకు సేవకులకు లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డ్స్ ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా కరీంనగర్కు చెందిన చకిలం స్వప్న శ్రీనివాస్ కు అనునిత్యం సేవా కార్యక్రమాలు చేస్తున్న సందర్భంగా వారి యొక్క సేవలను గుర్తించి రోజా క్రియేషన్స్ వారు శ్యాంసుందర్, సినీ యాక్టర్ ప్రీతినిగం, ఇతర ప్రముఖులచే కార్పొరేటర్స్ చకిలం స్వప్నకి లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా రోజా క్రియేషన్స్ వారికి చకిలం స్వప్న ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఇలా మేము చేసే సేవలు గుర్తించి మాకు అవార్డు ఇస్తున్న ఒదుకు ముందు ముందు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేయడానికి మాకు ఈ యొక్క స్ఫూర్తి అని తెలియజేసుకుంటూ ఆ యొక్క సంస్థకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

## జమ్మికుంట నుండి హైదరాబాద్కు బస్సు పునరుద్ధించండి

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పట్టణం నుండి హైదరాబాద్కు బస్సు పునరుద్ధం చాలని సిపిఎం మండల సహాయ కార్యదర్శి వడ్లూరి కిషోర్ కోరారు హుజురాబాద్లోని డిపో కార్యాలయంలో డిపో మేనేజర్ రవీంద్ర నాథ్కి వినతి పత్రం ఇచ్చిన అనంతరం కిషోర్ మాట్లాడుతూ జమ్మికుంట చుట్టుపక్కల గ్రామాల నుండి వేలాదిమంది ప్రజలు వివిధ అవసరాల కోసం ఆసు పత్రుల కోసం నిత్యం హైదరాబా ద్కు వెళ్తున్నారని అన్నారు. గతంలో ముద్దసాని దామోదర్ రెడ్డి హయాంలో చుట్టుపక్కల గ్రామాల నుండి కూడా బస్సు సౌకర్యం హైదరాబాదుకు ఉండేదని గత రెండు మూడు సంవత్సరాల నుండి బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జమ్మికుంట పర్యటన సందర్భంగా హామీ ఇచ్చారని ఇచ్చి ఆరు నెలలు అవుతున్న ఇంతవరకు బస్సు పునరుద్దించలేదని అన్నారు ఇప్పటికైనా ప్రజల సౌకర్యార్థం జమ్మికుంట పట్టణం నుండి హైదరాబాద్ కు బస్సు సౌకర్యం కల్పించాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కే రమేష్ , అరవింద్, లతోపాటు తదితరులు పాల్గొన్నారు

## మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నెలకు 2500 రూపాయలు ఇవ్వాలి

### - రాష్ట్ర మహిళా కన్వీనర్ పద్మ డిమాండ్

**సూర్య కరీంనగర్ టౌన్**

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు మహిళా సాధికారత కోసం ప్రతి మహిళకు నెలకు 2500 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతవరకు అమలు చేయడం లేదని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్ పద్మ అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అనుకుందలాల్ మిశ్రా భవన్లో మహిళా కార్మికుల సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ పని ప్రదేశాలలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని వేధింపులకు వివక్షతకు నిరంతరం మహిళలు గురవుతూనే ఉన్నారని అన్నారు. వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీలో చట్టంలో ఉన్న ప్రకారం పని ప్రదేశాలలో సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. శ్రామికులు పడే ప్రదేశాల్లో శ్రమ దోపిడికి గురైతే మహిళలు పని ప్రదేశాలలో నివాసాలలో కుటుంబాలలో కూడా శ్రమ దోపిడి గురవుతూనే ఉంటున్నారని పురుషులతో సమానంగా సమాజంలో సామాజిక ఆర్థిక రాజకీయ సమానత్వాన్ని సాధించినప్పుడే ఈ సమాజం ముందుకు వెళ్తుందని అందుకోసం మహిళలందరినీ చైతన్యపరిచి తమ హక్కుల కోసం ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ సబ్ కమిటీ నాయకురాలు సుశీల మాతంగి మానస విజయలక్ష్మి సరిత వజ్రమ్మ లక్ష్మి అంజలి తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పాలనలో గ్రామాల్లో అభివృద్ధికి పెద్దపీట

### - మండల కాంగ్రెస్ అధ్యక్షులు పెద్ది కుమార్

**సూర్య, ఇల్లందకుంట**



కాంగ్రెస్ పాలనలో గ్రామాల్లో అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ నేతృత్వంలో గ్రామాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. అందులో భాగంగా ఇల్లందకుంట మండల వ్యాప్తంగా 15 గ్రామాలకు సిసి రోడ్లు, డ్రైనేజీ లకు సంబంధించిన పనులకు నిధులు కేటాయించినట్లుగా తెలిపారు. అలాగే సీతంపేట గ్రామంలో సిసి రోడ్ల పనులు ప్రారంభించామని, ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు పాల్గొని సంబరాలు జరుపుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ 15 నెలల్లోనే సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు కూడా గ్రామాల్లో ప్రజలకు అందడం ఎంతో ఆనందదాయకమన్నారు. గత ప్రభుత్వం దాదాపు 8 లక్షల కోట్ల అప్పులను చేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని, నేడు ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చాకచక్యంతో ఆర్థిక వ్యవస్థను పటిష్ట పరుస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకుపోయేందుకు విశేష కృషి చేస్తుందని, కాబట్టి ప్రజానీకమంతా కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి అనునిత్యం అండగా నిలబడి కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అన్నం ప్రవీణ్, వీరారెడ్డి, తెడ్ల బీరయ్య, పిట్టల సతీష్, తెడ్ల సమ్మయ్య, మైస ఎల్లయ్య, బోయిన విష్ణు, కట్ల కుమారస్వామి, తెడ్లగట్టయ్య, చెట్ల పెద్దగట్టయ్య, బండారి అనిల్, బండారి శివకుమార్, బూర్గుల రాజు, తుపాకుల ఐలు కొమురయ్య, మధు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణ పై రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

**సూర్య, హుజురాబాద్**



వర్గీకరణ పై సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకో వాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రుద్రారపు రాంచంద్రం అన్నారు. సోమవారం హుజురాబాద్ లో తహశీల్దార్ కార్యాలయం ముందు వర్గీకరణకు మద్దతుగా జరుగుతున్న రిలే దీక్షలు ఆరవ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు అనుసరించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని ఉద్యోగాల్లో వర్గీకరణను అమలు చేస్తానని అసెంబ్లీ లో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని అన్నారు. అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టుకొని మాదిగలకు న్యాయం చేయాలని కోరారు. వర్గీకరణ చట్టం వచ్చేంత వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వర్గీకరణ ఉద్యమం జరుగుతుందని అన్నారు. ఈ దీక్షలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, రాష్ట్ర నాయకులు సొల్లు బాబు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తునికి సమ్మయ్య, బొరగాల సారయ్య, ఎర్ర శ్రీధర్, మహమ్మద్ రఫీ, అందాసి నారాయణ, ఎర్ర రాజ్ కుమార్, బుడగ జంగాల నాయకుడు సిరిపాటి వేణు, మొలుగు శ్రీనివాస్, ఎంఈఫ్ నాయకులు వేల్పుల భాస్కర్, దేవునూరి రవీందర్, కుమ్మరి అనిల్, లంకదాసరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ లో ఆశా వర్కర్ల ఆందోళన

**సూర్య, హుజురాబాద్**

ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం హుజురాబాద్ పట్టణంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ఆశా వర్కర్లు ఆందోళన చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో నాయబ్ తహశీల్దార్ నవాజ్ కు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించడంలో జాప్యం చేస్తుందని, ఉద్యోగ భద్రత కల్పించాలని వారు కోరారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్, జిల్లా కమిటీ సభ్యులు కదిరే రమేష్, తాడూరి పుష్ప, పుష్పలత, సుజాత, జంగా రమ, ఎస్. భాగ్య, శారద, శోభ, స్వరూప, సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఉత్కంఠగా జరుగుతున్న రాష్ట్ర స్థాయి హాకీ  పోటీలు.

## - సెమీఫైనల్ లో కరీంనగర్  జట్టు

**సూర్య,హుజూరాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని క్రీడా మైదానంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి 8వ  సీనియర్ పురుషుల హాకీ పోటీలు ఉత్కంఠగా జరుగుతున్నాయి. సోమవారం రెండో రోజున రాష్ట్రస్థాయి హాకీ పోటీలను హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి, సేవ్ ద ట్రీస్ సామాజిక సహాయకర్త వర్ధినేని రవీందర్రావు లు ఆటలను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కాగా సోమవారం  గ్రూప్ ఎ విభాగంలో  వరంగల్ జిల్లా జట్టు ఖమ్మం ఖమ్మం జిల్లా జట్టుతో తలపడగా ఖమ్మం పై వరంగల్ జిల్లా జట్టు 9-1తో గెలుపొందింది. మరో విభాగంలో హైదరాబాద్ జిల్లా జట్టు రంగారెడ్డి జిల్లా జట్టుతో తలపడగా హైదరాబాద్ 4-3 గోల్స్ తో విజయం సాధించింది. సెమీఫైనల్ లో వరంగల్ జిల్లా జట్టు కరీంనగర్



జిల్లా జట్లుతో తలపడగా ఉత్కంఠ గా సాగిన ఈ పోటీలో కరీంనగర్ జిల్లా జట్టు  1 -0 గోల్స్ తో వరంగల్ జట్టుపై విజయం సాధించింది. ఖమ్మం జిల్లా జట్టు రంగారెడ్డి జిల్లా జట్టుతో తలపడగా1-0 గోల్స్ తో రంగారెడ్డి విజయం సాధించింది.

### గ్రూప్ బి లో

నల్గొండ పై మహబూబ్నగర్ 16-2 తో విజయం సాధించింది. అదిలాబాద్ పై నిజామాబాద్ 2-0 విజయం సాధించింది. మెదక్ పై మహబూబ్నగర్ జట్టు3-1 తో విజయం సాధించింది. నల్గొండ పై నిజాంబాద్ 12-2తో విజయం సాధించింది. అదిలాబాద్ మెదక్ చెట్లు తలపడేగా చెరొక రెండు గోల్స్ చేసి డ్రాగా ముగిసింది. ఈ కార్యక్రమంలో  జిల్లా హాకీ అసోసియేషన్ కార్యదర్శి సర్దార్ సురేందర్ సింగ్, టోర్నమెంట్ ఆర్గనైజర్ తోట రాజేంద్రప్రసాద్ ,జిల్లా ఉపాధ్యక్షుడు బండ శ్రీనివాస్, హాకీ క్లబ్ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్ ,సీనియర్ క్రీడాకారులు పుల్ల పవన్ కుమార్, చింత శ్రీనివాస్, భూసారపు శంకర్, వెంకటేశ్వర్లు, తాళ్లపల్లి శ్రీనివాస్, భీమగోని సురేష్, టి శ్రీనివాస్, బి తిరుపతి గౌడ్ యేముల రవికుమార్, సాదుల శ్యాంసుందర్, సజ్జు, రమేష్, సాయి కృష్ణ, రాజేష్, విక్రం, సాంబ, జిల్లా జట్టు కోచ్ ఎం రాజేష్, మేనేజర్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## జెడ్.పి.హెచ్.ఎస్ లో ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో “పాఠశాల వార్షికోత్సవాన్ని” సోమవారం  ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.జయప్రకాష్ మాట్లాడుతూ పిఎం శ్రీ పాఠశాలగా ఇల్లందకుంట పాఠశాల ఎంపికైనందుకు చాలా సంతోషంగా ఉందని, ఇది రెండవ సంవత్సరంగా పీఎం శ్రీ కొనసాగుతుందని, పీఎం శ్రీ పాఠశాలలో భాగంగా పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులచే ఎక్స్పోజర్ విసిట్ లో భాగంగా రామప్ప వేయి స్తంభాల గుడి, వరంగల్ కిల, రీజినల్ సైన్స్ సెంటర్, కాకతీయ జూ పార్క్ లను సందర్శించడం జరిగిందన్నారు. ఫీల్డ్ ట్రిప్ లో భాగంగా జమ్మికుంట లోని ప్రకాశం కృషి విజ్ఞాన్ వ్యవసాయ కేంద్రం, వావిలాల లోని ఖాదీ గ్రామోద్యోగు కాదిబండార్ లను చూపించడం జరిగిందని, అలాగే మా పాఠశాలలో అటల్ టింకరింగ్ సైన్స్ ల్యాబ్ ను గత సంవత్సరం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సంవత్సరం సైన్స్ ల్యాబ్ 13 లక్షల వ్యయంతో నిర్మించడం జరుగుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలచే 10 కంప్యూటర్లు, 25 ట్యాబులను ఇవ్వడం జరిగిందని, పిల్లలకి నాణ్యమైనటువంటి బోధన చేస్తున్నామని అనుభవగ్యులైనటువంటి ఉపాధ్యాయులచే విద్యార్థులకు బోధన చేస్తున్నారన్నారు. గత సంవత్సరం మా పాఠశాలలో 9.5 జిపిఏ ప్రథమ స్థానంగా నిలిచిందని అలాగే ఈ సంవత్సరం కూడా మండలంలో అత్యుత్తమ ఫలితాలను సాధిస్తామని తెలియజేశారు . అనంతరం మండల విద్యాధికారి కె రాములు మాట్లాడుతూ మండల కేంద్రంలోనే ఇల్లందకుంట పాఠశాల అత్యధిక విద్యార్థులచే కొనసాగుతుందని, అలాగే విద్యాసామర్థ్యాలతో ప్రథమ స్థానంలో ఉందని, అనుభవజ్ఞులైనటువంటి ఉపాధ్యాయులచే విద్యాబోధన కొనసాగిస్తూ ఈరోజు పాఠశాల వార్షికోత్సవం జరుపుకోవడం అభినందనీయమన్నారు.  , అలాగే గత సంవత్సరం 100% ఉత్తీర్ణతతో 9.5 జిపిఏ  సాధించిందని ఈ సంవత్సరం కూడా అత్యధిక మార్కులతో 100% ఉత్తీర్ణతతో కొనసాగాలని కోరారు.  ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. జయ ప్రకాష్,  మండల విద్యాధికారి  కె. రాములు,  పాఠశాల ఉపాధ్యాయులు సిహెచ్.  వేణు,  శంకర్,  కే సత్యనారాయణ,  జి. అన్నపూర్ణ, రాధికారా నీ,  కౌసల్య,  సురేష్, మనోహర్ రెడ్డి,  రామకృష్ణ , సుధాకర్,  లక్ష్మణాచారి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**సూర్య కొత్తపల్లి.....**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలలో అనేక హామీలు ఇచ్చారని కానీ నేడు వాటిని అమలు పరచటంలో విఫలమవుతున్నారని తెలిపారు. కళ్యాణ లక్ష్మి పథకంలో ఎన్నో మార్పులు చేస్తామని తులం బంగారం ఇస్తామని  చెప్పారు అని కానీ నేడు కళ్యాణ లక్ష్మి పథకం అమలు ఎందుకు చేయడం లేదు చెప్పాలని తెలిపారు. పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయాలని కోరారు.

## వైద్య సేవల్లో నిర్లక్ష్యం  వద్దు

**- రాజన్న సిరిసిల్ల  జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**- వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**సూర్య వములవాడ**



రోగులకు వైద్య సేవలు  అందించ డంలో నిర్లక్ష్యం  ప్రదర్శించవద్దని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. సోమవారం వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, ఆసుపత్రి లోని అన్ని విభాగాలను, రోగు లకు సేవలు అందిస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.  ప్రతీ విభాగాన్ని కలియ తిరిగి వైద్యులు, సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్న తీరుని కలెక్టర్ పర్యవేక్షించారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు. రిజిస్టర్లు,  ఔట్ పేషెంట్, ఐపి వార్డు, పిడియాట్రిక్ వార్డు, ల్యాబ్, ఫార్మసీ,  ఐసీయూ, డయాలసిస్ విభాగాలను పరిశీలించి, మీ సమస్య ఏమిటి? ఎక్కడి నుండి వచ్చారు? ఏ విధంగా వైద్య సేవలు అందిస్తున్నారు అనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి భవన నమూనాలో పేర్కొన్న విధంగా వార్డులు, గదులను సక్రమంగా వినియోగించాలని సూచించారు. పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ డాక్టర్లను   ఆదేశించారు. ఈ తనిఖీలో ఆస్పత్రి పర్యవేక్షకులు డా.పెంచలయ్య, వైద్య సిబ్బంది ,అధికారులు ఉన్నారు.

## 20 రోజులుగా నీళ్ళస్తలేవు

**- మల్కపేటలో ఖాలీ బిందెలతో మహిళల నిరసన**

**సూర్య కోనరావుపేట**

20 రోజులుగా నల్ల నీళ్లు వస్తలేవని కాళీ  బిందెలతో మహిళలు రోడ్డుపై నిరసనకు దిగారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మల్కాపేట గ్రామంలోని పదో వార్డులో గత 20 రోజులుగా నీళ్లు రావడం లేదని మహిళలు వాపోయారు. నీళ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని ఆరోపించారు. పొలాల వద్ద నుంచి నీళ్లను తీసుకొచ్చుకుంటున్నామని, ట్యాంకర్ ద్వారా నీళ్లను తెచ్చుకున్నామన్నారు. నీటి కోసం తిప్పలు అవుతున్నాయని సోషల్ మీడియాలో పోస్ట్ చేయగానే రెండు ట్యాంకర్లతో నీటిని పోశారన్నారు. ఇప్పుడే ఇలాంటి పరిస్థితి ఉంటే ఎండలు తీవ్రమైతే మా పరిస్థితి ఏంటని వాపోతున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి మా వార్డుకు నీటి సమస్యను తీర్చాలని కోరారు. అయితే దీనిపై పంచాయతీ కార్యదర్శి రమేష్ ను వివరణ కోరగా పదో వార్డులో గేట్ వాల్ సరిగా లేక సమస్య వచ్చిందని, మధ్యలో ఒకసారి మిషన్ భగీరథ వాటర్ సప్లై చేశామని, ట్యాంకర్ల ద్వారా ప్రతి ఇంటికి నీటిని సరఫరా చేశామన్నారు. మంగళవారం గేట్ వాల్వ్ వేసి నీటి సమస్య లేకుండా చూస్తానన్నారు.



## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ఆలేటి సుశీల

**సూర్య, హుజురాబాద్:**



హుజురాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు ఆలేటి సుశీలను హుజురాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమితులయ్యారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటి అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నా రెడ్డి నియమించిన ఉత్తర్వులను ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ హుజురాబాద్ లో కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగాన్ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని అన్నారు. పార్టీ కోసం కృషి చేసే వారికి ఆలస్యంగా అయినా పదవులు వస్తాయని, ప్రతి ఒక్కరికి చేసిన కృషికి తగిన గుర్తింపు లభిస్తుందని ఆయన అన్నారు. అనంతరం సుశీల మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు పదవి రావడానికి సహకరించిన ప్రణవ్ బాబుకు, జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## సెయింట్ జార్జ్ నినోస్(CBSE) లో ఘనంగా గ్రాడ్యుయేట్ వేడుకలు

**సూర్య కొత్తపల్లి......**




కరీంనగర్ కొత్తపల్లి లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల (%జదీూజు%) వేదికగా సెయింట్ జార్జ్ నినోస్ రేకుర్తి, విద్యానగర్ మరియు తీగలగుట్టపల్లి బ్రాంచుల యొక్క  విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి కరీంనగర్ జిల్లా లైబ్రరీ చైర్మన్ సత్తు.మల్లేశం  సెయింట్ జార్జ్-%జదీూజు% మరియు ప్యారడైజ్ విద్యాసంస్థల చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి  ఇన్చార్జిలు సంగీత , సంధ్య , స్వప్న  మొదటగా జ్యోతి ప్రజలను చేసి వేడుకలను ప్రారంభించారు. తదుపరి వారు మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక కాలంలో విద్యార్థుల ఎదుగుదలకు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల సహకారం తప్పనిసరిగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లలని నిత్యం గమనిస్తూ ఉండాలని సూచించి కిండర్ గార్డెన్-2 విద్యార్థులకు గ్రాడ్యుయేట్ సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగింది.

## నేడు డయల్ యువర్ డిఎం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




%ఎ%.మల్లయ్య గారు కార్యక్రమాన్ని నేడు మంగళవారం రోజున ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు డయల్ యువర్ డిపో మేనేజర్ నిర్వహిస్తున్నారు అని  డిపో మేనేజర్ తెలిపారు. కావున కరీంనగర్ టు డిపో పరిధిలోని కరీంనగర్ చొప్పదండి, ధర్మారం, గంగాధర, తదితర మండలాల ప్రయాణికులు తమ సమస్యలు సలహాలు సూచనలు సెల్ నెంబర్ 9959225921 కు ఫోన్ చేసి తెలుపాలని సూచించారు.

## షేర్ అలీ బాబా దర్గా అధ్యక్షుడిగా వాజిద్ అలి బాధ్యతల స్వీకరణ

**సూర్య కరీంనగర్ టౌన్**



నగరంలోని తీగల వంతెన పక్కనగల హజ్రత్ షేర్ అలీ బాబా దర్గా కమిటీ నూతన అధ్యక్షుడిగా నగరంలోని షాసహాబ్ మొహల్లాకు చెందిన ఎండి. వాజిద్ అలీ బాధ్యతలు స్వీకరించారు. మాజీ అధ్యక్షుడు ఎండి మాజీద్ అలి, నూతన అధ్యక్షుడు వాజిద్ అలీ కి దర్గాకు సంబంధించిన తాళం చెవిని, మిగతా అంశాలను అప్పగించారు. వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ జమీర్ సమక్షంలో వాజిద్ అలీ, మాజిద్ అలీ నుంచి బాధ్యతలు స్వీకరించారు. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ సహకారంతో దర్గాను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. తమ కమిటీ నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణకు ఎంపీ అసదుద్దీన్ ఓవైసీకి రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ లకు, ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ కు, ఎంఐఎం జాయింట్ సెక్రెటరీ హాఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి కి, జిల్లా కాంగ్రెస్ సమస్త మైనారిటీ సెల్ నాయకులకు, నూతన దర్గా కమిటీ పాలకవర్గం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# గలగలా పారే గోదావరి నది కన్నీరు పెడుతోంది

## -కాలం తెచ్చిన కరువు కాదిది కాంగ్రెస్ తెచ్చిన కరవు -మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**సూర్య-గోదావరిఖని:**
బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో గలగలా పారిన గోదావరి నది నేడు కన్నీరు పెడుతోందని, వృధాగా సముద్రంలో కలుస్తున్న గోదావరి జలాలను ఒడిసి పట్టి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కడితే కడుపు మంటతో మేడిగడ్డ పేరుతో కాళేశ్వరాన్ని ఎండబెట్టి గోదావరి కన్నీటి గోసకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యే కారణమని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. కాంగ్రెస్ దుర్మార్గాలను ఎండగట్టేందు కోసం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చేపట్టిన 'గోదావరి తల్లి కన్నీటి గోస' మహాపాదయాత్ర ను సోమవారం ఇక్కడికి గోదావరి నది వద్ద ఈశ్వర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర గోదావరి నది తల్లి కన్నీటి గోసను వివరిస్తూ, కాళేశ్వరం ప్రాజెక్టు విశిష్టత, కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్య వైఖరిని ఎండగడుతూ మహా పాదయాత్ర ద్వారా ప్రజల చైతన్యవంతులు కావాలని కోరారు. ఈ నెల 22వరకు ఉద్యమాల పురిటి గడ్డ నుంచి గోదావరిఖని నుంచి ఎర్రవెల్లికి 180 కిలో మీటర్ల వరకు ఈ మహా పాదయాత్ర కొనసాగుతుందని రామగుండంలో అగ్గి రాచుకుందని, ఈ ఉద్యమం రాష్ట్రవ్యాప్తంగా సాగుతుందని హెచ్చరించారు. ఈ మహా



పాదయాత్ర అన్నదాతల కష్టాలను, కన్నీళ్లను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతుందని చెప్పారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎండిన గోదావరితో రైతన్నల కన్నీళ్లు, కష్టాలను చూసి చలించిపోయిన కేసీఆర్, కాళేశ్వరం ప్రాజెక్టుతో కన్నీళ్లను తుడిస్తే.. అలవి కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్‌పై అక్కసుతో కాళేశ్వరం కూలిందనే నెపం మోపి నీటిని దిగువకు వదిలి తెలంగాణను ఎండబెట్టడం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం అంటే ఏదో ఒక చిన్న ఆనకట్ట కాదని, కాళేశ్వరం ప్రాజెక్టు అంటే మూడు బరాజ్‌లు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు, 21పంపు హౌస్ లు, 200 కిలో మీటర్ల సొరంగాలు, 1530కిలో మీటర్ల గ్రావిటీ కెనాళ్లు, 98కిలో మీటర్ల ప్రెజర్ మెంట్స్??, 141టీఎంసీల కెపాసిటీ ఉన్న 530మీటర్ల ఎత్తుకు ఎత్తిపోయడం, 240 టీఎంసీల ఉపయోగంతో కాళేశ్వరం ప్రాజెక్టును గొప్పగా బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కేసీఆర్ హయాంలో నిర్మించిందని వివరించారు. కాళేశ్వరం ఎండబెట్టడం వల్లే తెలంగాణలో రైతన్నల పంట పొలాలు ఎండుతున్నాయని, కాలం తెచ్చిన కరువు కాదిది కాంగ్రెస్ తెచ్చిన కరవు అనే వాస్తవ విషయాన్ని రైతులు, ప్రజలు తెలుసుకోవాలని కొప్పుల ఈశ్వర్ కోరారు. ఈ మహా పాదయాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, మాజీ శాసనసభ్యులు దివాకర్ రావు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మూల విజయ రెడ్డి, మాజీ జెడ్పీటీసి సభ్యులు అముల నారాయణ, సీనియర్ నాయకులు కౌశిక హరి, మాజీ కార్పోరేటర్లు పెంట రాజేష్, బాదె అంజలి, కల్వచర్ల కృష్ణవేణీ, ముదాం శ్రీనివాస్, నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాస్, మేతుకు దేవరాజ్, నూతి తిరుపతి, జె.వి.రాజు, రాకం వేణు, చల్లా రవీందర్ రెడ్డి, వడ్డెపల్లి శంకర్, కౌటం బాబు, కుడుదుల శ్రీనివాస్, ఆడప శ్రీనివాస్, జక్కుల తిరుపతి, దొమ్మేటి వాసు, ఇరుగురాళ్ల శ్రావణ్, మామిడాల ప్రభాకర్, ముద్దసాని సంధ్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికులను పట్టించుకోని సింగరేణి యాజమాన్యం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ లో పనిచేసే కాంట్రాక్టు కార్మికులను యాజమాన్యం పట్టించుకోవడం లేదని బిజెపి జిల్లా ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంట్రాక్టు కార్మికులకు సీఎంపిఎఫ్ ఆన్ లైన్ కాక ఒక సంవత్సరం అవుతుందని, పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను సంవత్సరం కాలమైనా కూడా పట్టించుకునే నాథుడే లేదని, కాంట్రాక్టు కార్మికులు అంటే సింగరేణి యాజమాన్యానికి ఎందుకు ఇంత చిన్నచూపు అని అన్నారు. సింగరేణి అభివృద్ధిలో ప్రొడక్షన్ రావడంలో కాంట్రాక్టు కార్మికుల ది పెద్ద పాత్ర అని, కానీ సింగరేణి అధికారులు వీరి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. సింగరేణి వ్యాప్తంగా 30000 మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని, కొందరు కాంట్రాక్టు కార్మికులు చనిపోతే వారి కుటుంబ సభ్యులు ఆఫీస్ లో చుట్టూ తిరుగుతున్నారని, అయిన కూడా అధికారులు సీఎంపిఎఫ్ ఆన్ లైన్ రావడం లేదని, ఇప్పుడు డబ్బులు ఇవ్వడం కుదరదని చెప్తున్నారన్నారు. వెంటనే కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికులు రాజయ్య, ఎస్.కె.వలిమా బి, సువర్ణ, శాంతి, పాల్గొన్నారు.



## సీఎం, రాష్ట్ర మంత్రులకు, ఎమ్మెల్యేకు పాలాభిషేకం

### - కృతజ్ఞతలు తెలిపిన గాంధీనగర్ కాలనీ వాసులు

**సూర్య- సుల్తానాబాద్**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్ చిత్రపటాలకు సోమవారం పట్టణంలోని గాంధీనగర్ గాంధీ విగ్రహం వద్ద కాలనీవాసులు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ హెడ్మాస్టర్ అల్లం సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ పల్ల సురేష్, బ్రహ్మశ్రీ వేద పండితులు చిలుమోజు వీరాచారి తదితరులు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా గాంధీనగర్ లోని సర్వే నంబర్ 909ఆ, 901/1, 902/2 సర్వే నంబర్లు రిజిస్ట్రేషన్ కాక గాంధీనగర్ లొ తాము అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని కాలనీ వాసులు పేర్కొన్నారు. మా యొక్క ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేక ఇండ్లు అమ్ముకోవాలన ుకున్నా అమ్ముకోలేని పరిస్థితిలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. గాంధీనగర్ ఇళ్ల స్థలాలు, గృహాల రిజిస్ట్రేషన్ సమస్యను జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్ దృష్టికి కాలనీ ప్రజలు తీసుకు వెళ్లగా అన్నయ్య గౌడ్ మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్, పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు దృష్టికి తీసుకెళ్లి గాంధీనగర్ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అన్నయ్య గౌడ్ సర్వే నంబర్లను రిజిస్ట్రేషన్ అయ్యేలా ఎనలేని కృషి చేశాడని ఈ సందర్భంగా గాంధీ నగర్ కాలనీ ప్రజలు అన్నయ్య గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసర్ల రాజమౌళి , చిలగాని లక్ష్మణ్, దూడం శంకరయ్య, కామని శంకరయ్య, కామని మొండయ్య సిరిపురం రమేష్, అంతటి లక్ష్మణ్, సముద్రాల విష్ణు , గోరేమియా పుచ్చు , కిరణ్ ,అనుమాల సూరజ్ , కామని విజయ్, ప్రశాంత్ వసీం , శ్రీకాంత్ , దేవరకొండ సన్నీ, సురేష్, బొమ్మ సాయి, అఖిల్, దీరజ్, గాంధీనగర్ కాలనీవాసులు పాల్గొన్నారు

## హుజురాబాద్ లో ఆశా వర్కర్ల ఆందోళన

**సూర్య, హుజురాబాద్**
ఎంతో కాలంగా ఆపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం హుజురాబాద్ పట్టణంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ఆశా వర్కర్లు ఆందోళన చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో నాయబ్ తహశీల్దార్ నవాజ్ కు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించడంలో జాప్యం చేస్తుందని, ఉద్యోగ భద్రత కల్పించాలని వారు కోరారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్, జిల్లా కమిటి సభ్యులు కదిరే రమేష్, తాడూరి పుష్ప, పుష్పలత, సుజాత, జంగా రమ, ఎస్. భాగ్య, శారద, శోభ, స్వరూప, సునీత తదితరులు పాల్గొన్నారు.

## కంటిన్యూస్ మైనర్ ను ప్రారంభించిన జీఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 డివిజన్ వకీల్ పల్లి భూగర్భ గని నుండి గత మూడు నెలలుగా మరమ్మత్తుల నిమిత్తం బయటకు వచ్చిన కంటిన్యూస్ మైనర్ యంత్రాన్ని మరమ్మత్తులు పూర్తి చేసుకున్న సందర్భంగా జీఎం బండి వెంకటయ్య పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రిబ్బన్ కట్ చేసి బొగ్గు ఉత్పత్తి నిమిత్తం యంత్రాన్ని గనిలోనికి పంపించారు. ఈ సందర్భంగా జీఎం బండి వెంకటయ్య మాట్లాడుతూ ఈ సంవత్సరం కంటిన్యూస్ మైనర్ యంత్రానికి కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలు పూర్తి చేసుకొన్న తరువాత మరమ్మత్తులు చేయడం జరిగిందని, ఇప్పటి నుంచి మూడు సంవత్సరాల వరకు ఎలాంటి ఇబ్బంది లేకుండా బొగ్గు ఉత్పత్తి చేస్తుందని అన్నారు. యువ ఉద్యోగులు డిజిగ్నేషన్ ఉద్యోగాలు చేయడానికి ముందుకు రావడం లేదని, ఇదే పునరావృతం అయితే భవిష్యత్తు ప్రశ్నార్థకం గా మారే ప్రమాదం ఉందని అన్నారు. సంస్థ ముందుకు సాగాలంటే విద్యావంతులైన యువ ఉద్యోగులు అన్ని రకాల పనుల పట్ల అవగాహన పెంచుకుంటూ, పనిలో మెళకువలు నేర్చుకుంటూ నాణ్యమైన బొగ్గు ఉత్పత్తిని రక్షణతో సాధించాలని వారు కోరారు. భవిష్యత్తులో మహిళా ఉద్యోగుల బాధ్యత ఎంతో పెరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమాలలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ప్రాజెక్ట్ అధికారి ఏ.నెహ్రూ, ఏరియా ఇంజనీర్ నరసింహారావు, ఎస్ఓటు జిఎం ఏం.రాముడు, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, గని మేనేజర్ రవి కిరణ్, ఫైనాన్స్ డిజిఎం వెంకట రామచంద్ర, ఏరియా సర్వే అధికారి బుక్య దేశాయి, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, అసిస్టెంట్ మేనేజర్ తిరుపతి, గని రక్షణ అధికారి రామ్ కుమార్, సర్వేయర్ రైమత్ అలీ, డివైపిఎం శ్యామ్ ప్రసాద్, జాయ్ సంస్థ ప్రతినిధి హామిత్, యూనియన్ నాయకులు ఎల్.ప్రకాష్, అన్నారావు, తిరుపతి, ఫిట్ సెక్రటరీ బొట్టు సంపత్, వకీల్ పల్లి గని ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## రుద్రంగికి నిధులు మంజూరుపై హర్షం

**సూర్య రుద్రంగి**
రుద్రంగి మండలానికి 45 లక్షల రూపాయల ఈజీఎస్ నిధులు మంజూరు కావడంతో సోమవారం మార్కెట్ కమిటీ చైర్మెన్ చెలుకల తిరుపతి, నాయకులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మెన్ చెలుకల తిరుపతి మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గం పరిధిలో అభివృద్ధిలో భాగంగా రుద్రంగి మండలం కేంద్రంలో నూతన సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీల నిర్మాణానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషితో 45 లక్షల రూపాయల పీఆర్‌ఆర్ నిధులు మంజూరు అయ్యాయన్నారు. నిధుల మంజూరుకు కృషి చేసిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.



## ఘనంగా మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య వేములవాడ**
వేములవాడ నియోజక వర్గ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి జన్మదినం సందర్భంగా వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ లో బిఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేసి,టపాసులు పేల్చి పెద్ద ఎత్తున సంబరాలు జరిపారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నిమ్మ శెట్టి విజయ్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, గుడిసె సదానందం, ఆకుల దేవరాజం, సిరిగిరి రామచంద్రం, పోతు అనిల్ కుమార్, ముద్ర కోల వెంకటేశం పార్టీ మండల అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు,అభిమానులు,శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## ఎండ తీవ్రత, పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ పథకాలపై కళా ప్రదర్శన

**సూర్య రుద్రంగి**
జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు సోమవారం రుద్రంగి మండల కేంద్రంలో ఎండ తీవ్రత, పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ పథకాలపై తెలంగాణ సాంస్కృతి సారథి పొత్తూరి రాజు కళా బృందం సభ్యులు కళా ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండ తీవ్రత, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు, స్వచ్ఛదనం, పచ్చదనంపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగి దన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతి సారథి వేములవాడ ఇంచార్జు పొత్తూరి రాజు, కళాకారులు దేవయ్య, సంజీవ్, ఝాన్సీ, లావణ్య, కిన్నర, శ్రీలత, శిరీషలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## అసెంబ్లీ సమావేశాల్లో
# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి ఉద్యోగ నియామకాలు చేపట్టాలి

**సూర్య మల్యాల**



అసెంబ్లీ సమావేశంలో ఎస్సీ వర్గీకరణను చట్టబద్ధత కల్పించి ఉద్యోగ నియమకాలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నలువాల సంజీవ్ డిమాండ్ చేశారు సోమవారం మండల కేంద్రంలోని బ్యాక్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా అదే రోజు అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి హెూదాలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చారు ఇప్పటివరకు ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్ లలో ఎస్సీల వర్గీకరణ అమలు అయ్యేలాగున అవసరమైతే ప్రత్యేకమైన ఆర్డినెన్స్ తీసుకువచ్చి మాదిలకు న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి మాట్లాడిన రేవంత్ రెడ్డి ఇప్పుడు మాట మార్చి ఇదివరకు ఇచ్చిన నోటిఫికేషన్ లకు వర్గీకరణ అమలు చెయ్యం అంటే ఆయన చరిత్ర హీనుడిగా మాట నిలబెట్టుకోలేని చేతగాని ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి మాదిగలను నమ్మించి మోసం చేశాడని మాదిగల గొంతు కోశాడని ఆవేదన వ్యక్తం చేశాడు ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ఆత్మ పరిశీలన చేసుకొని మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి ఎస్సీల వర్గీకరణకు జరగబోయే అసెంబ్లీ సాక్షిగా చట్టబద్ధత కల్పించి ఇచ్చిన నోటిఫికేషన్లలో కూడా వర్గీకరణ అమలు చేసి మాదిగలకు సంపూర్ణమైన న్యాయం చేయాలని లేని పక్షంలో మాదిగ జాతి నుండి కాంగ్రెస్ పార్టీకి రేవంత్ రెడ్డికి తీవ్ర వ్యతిరేకత వస్తుందని హెచ్చరించారు. మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగలు చేసిన 30 ఏళ్ల పోరాటం ఉద్యోగాల కోసం అని అలాంటి ఉద్యోగాలలో వర్గీకరణ అమలు చేయకుండా మళ్లీ ఎన్నడో ఇచ్చే ఉద్యోగ నోటిఫికేషన్ లలో వర్గీకరణ అమలు చేసిన ఫలితం ఉండదని మళ్లీ మాదిగలు ఉద్యోగ నోటిఫికేషన్ వచ్చే సంవత్సరం వరకు నష్టపోతారని దీనికి రేవంత్ రెడ్డి కారణమని ఇంత అన్యాయం చేస్తున్న రేవంత్ రెడ్డి మాదిగల వ్యతిరేకిగా చరిత్రలో నిలిచిపోతాడని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి నక్క రాజయ్య, బెజ్జంకి నర్సయ్య, మండల ఉపాధ్యక్షులు మొత్కూలనర్సయ్య, మల్యాల ఈశ్వర్, మల్యాల నారాయణ సార్, తెడ్డు సురేష్, బొల్లి కిషన్ న్యాయవాది, రమేష్ తోడేటి బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు సెప్టిక్ ట్యాంకులో పడి వ్యక్తి మృతి

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంలోని కేశవ నగర్‌కు చెందిన సిలివేరి కిరణ్ కుమార్(54) అనే వ్యక్తి మద్యము తాగిన మైకంలో ప్రమాదవశాత్తు కాలుజారి సెప్టిక్ ట్యాంక్‌లో పడి మృతి చెందినట్లు రాయికల్ ఎస్సై సుధీర్ రావు తెలిపారు. మృతుడి భార్య సిలివేరి నిర్మల పిర్యాదుపై కేసునమోదు చేసుకొని,శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## విద్యార్థులు సేవాభావంతో
# అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**




విద్యార్థులు సేవాభావంతో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనాలని ఎంపీడీఓ బద్రి శైలజ రాణి, స్పెషల్ ఆఫీసర్ ఉమేష్, హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.బచ్చు నవీన్ కుమార్ లు అన్నారు. రామగిరి మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో హార్టికల్చర్ పాలిటెక్నిక్, రామగిరిఖిల్లా విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీఓ శైలజ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు తడి చెత్త, ప్లాస్టిక్ వల్ల జరిగే నష్టాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించాలని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ని కోరారు. వారం రోజుల పాటు నిర్వహించే ప్రత్యేక శిబిరంలో భాగంగా మొదటి రోజు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించి గ్రామంలో వివిధ ప్రదేశాల్లో మొక్కలు నాటి గ్రామ ప్రజలకి మొక్కలు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ హెడ్ మాస్టర్ కొమురయ్య, పంచాయతీ సెక్రటరీ కిరణ్ తదితరులు పాల్గోన్నారు.

## గ్రూప్ 2 లో 153 వ ర్యాంకు సాధించిన అన్వేష్ రెడ్డి

**సూర్య మంథని**



మంథని పట్టణానికి చెందిన పెండ్రి అన్వేష్ రెడ్డి గ్రూప్ 2లో రాష్ట్రవ్యాప్తంగా 153వ ర్యాంకు సాధించాడు. మంథనిలోని పెంజేరుకట్టలోని పెండ్రి ప్రభాకర్ రెడ్డి సుజాతల కుమారుడు అన్వేష్ రెడ్డి ఇంతకుముందు సివిల్స్‌లో ఆరుసార్లు ప్రయత్నించినప్పటికీ, ప్రిలిమ్స్‌లో రెండుసార్లు అర్హత పొంది మెయిన్స్‌లో సాధించలేకపోయాడు. అన్వేష్ రెడ్డి పదవ తరగతి వరకు మంథనిలోని మేరీ మీడియా ట్రిక్స్ స్కూల్లో విద్యను అభ్యసించి, ఇంటర్ హైదరాబాదులోని నారాయణ కాలేజీలో పూర్తి చేశాడు. అనంతరం తమిళనాడులోని వెల్లూరు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఇంజనీరింగ్ విద్యను అభ్యసించి గ్రూప్ 2 పరీక్షలో రాష్ట్రవ్యాప్తంగా 153 వ ర్యాంకు సాధించాడు. గ్రూప్ 1 సాధించాలనే లక్ష్యంతో ప్రయత్నిస్తున్నట్లు అన్వేష్ రెడ్డి పేర్కొన్నాడు.

## విద్యార్థులు లక్ష్య సాధన కోసం కృషి చేయాలి

**సూర్య,రాయికల్**



విద్యార్థులు తాము నిర్దేశించుకున్న లక్ష్యం కోసం కృషి చేయాలని ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు. రాయికల్ మండలంలోని అల్లీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనందు 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు పరీక్షల నిమిత్తం అవగాహన సదస్సు నిర్వహించారు. సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ అనే సూక్తిని నిజం చేస్తూ,తల్లి తండ్రి ఆశీర్వచనంతో ఉపాధ్యాయుల సూచన మేరకు పదవ తరగతి విద్యార్థులు ఉన్నతంగా విద్యాభ్యాసం పూర్తి చేసుకుని,పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి,గ్రామానికి,కన్న తల్లిదండ్రులకి,పాఠశాలకి ఖ్యాతిని తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు విద్యార్థులు తమ తల్లిదండ్రులతో ఆశీర్వచనం తీసుకొన్న తర్వాత హాల్ టికెట్లు ఉపాధ్యాయులు పంపిణీ చేశారు.అనంతరం పాఠశాల మధ్యాహ్న భోజన కార్మికులకు, అటెండర్‌కు 10వ తరగతి విద్యార్థులు ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్,రవికుమార్, రాజేందర్,రతిలాల్,వసంతరావు,లక్ష్మి,రాజశేఖర్, ఆనంద్,రజిత, రాజన్న, బాలమురళి,మహేష్,జీవన్ రెడ్డి,శంకరయ్య,కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

## కార్మికులను అభినందించిన జీఎం లలిత్ కుమార్

**సూర్య-గోదావరిఖని**



ఇక్కడి సింగరేణి సంస్థకు చెందిన ఓసి-5 ఉపరితల బొగ్గు గని కి 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను నిర్దేశించిన 36 లక్షల టన్నుల వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని 15 రోజుల ముందే సాధించినందుకు గాను ఆ గనిలో పనిచేస్తున్న కార్మికులను, అధికారులను, యునియన్ నాయకులను, సూపర్ వైజర్లను సోమవారం ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ ప్రత్యేకంగా అభినందించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ గత నెల సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం కార్మిక చైతన్య యాత్ర ద్వారా ఇచ్చిన స్ఫూర్తితో కార్మికులు బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతపై ప్రత్యేక దృష్టి సారించడం అభినందనీయమని అన్నారు. ఓపెన్ కాస్ట్-5 ప్రాజెక్టులో పని చేస్తున్న పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ కలిసి కట్టుగా అంకిత భావంతో పనిచేయడం ద్వారా 15 రోజుల ముందే నిర్దేశిత లక్ష్యాన్ని సాధించడం గర్వకారణంగా ఉందని అన్నారు. ఇదే స్ఫూర్తిని భవిష్యత్తులో కొనసాగించాలని జిఎం కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.చంద్రశేఖర్, సేఫ్టి అధికారి పి.శ్రీనివాస్, ప్రాజెక్టు ఇంజనీర్ రమేష్, సూపరింటెండెంట్ ఆఫ్ మైన్స్ అనిల్ గబలే, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డిప్యూటి మేనేజర్ పెరుమాళ్ళ శ్రీనివాస్, గుర్తింపు సంఘం ఏఐటియుసి పిట్ సెక్రెటరీ ప్రభుదాస్ తదితరులతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

## బాధితరాలకు ఆర్థిక సహాయం

**సూర్య మల్యాల**



మండల కేంద్రానికి చెందిన సట్టా లత ఇల్లు సోమవారం తెల్లవారు జామున విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లో సామాగ్రి పూర్తిగా కాలిపోవడంతో చాలా ఆస్తి నష్టం జరిగింది ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం 5 వేల ఆర్థిక సహాయం చేశారు.ఈ మేరకు మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ బత్తిని మల్లీశ్వరి శ్రీనివాస్ గౌడ్ బాధితరాలకు అందజేశారు. వారి వెంట మండల యువజన కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు శనిగరపు తిరుపతి, కొట్టెపల్లి బాబు, కటకం వినయ్, వెంకటేష్ ఉన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

**సూర్య, సారంగపూర్**

సారంగాపూర్ మండలంలోని రేచపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సోమవారం కాంగ్రెస్ యువ నాయకులు బేర మహేష్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 50 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను అందించిన బేరా మహేష్‌ను వారి మిత్రులు పూరెల్ల శ్రీనివాస్, గుజ్జేటి మల్లేష్, లెక్కల శేఖర్,బుర్ర సతీష్ గౌడ్, బాస మల్లన్నలు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోగ మధుసూదన్, సీనియర్ ఉపాధ్యాయులు తోట రాజేశ్, శరత్ బాబు, మహేష్, వెంకటేశ్వర్, రవీష్ కుమార్, శివాకర్, రాజేష్, శ్రీకుమార్, సిహెచ్. రమేష్, రాము, సరంజామా, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్

**- ఇల్లు పూర్తిగా దహనం**

**సూర్య మల్యాల**



విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు పూర్తిగా దగ్ధమయిన ఘటన సోమవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది మండల కేంద్రానికి చెందిన సట్ల లత తన కుమారుడితోకలిసి నిద్రిస్తుండగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెల్లారేగడంతో ఇంటి నుండి వారు బయటకు పరుగు తీశారు. వెంటనే స్థానికులు 100కు డయల్ చేసి సమాచారం అందించగా బ్లూకోర్ట్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని ఫైర్ టీం తో మంటలు పూర్తిగా ఆర్పేశారు. సుమారు నాలుగు లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్టు సమాచారం.

## చిరు వ్యాపారులను ఆదుకోవాలని కలెక్టర్‌కు ఎమ్మెల్సీ లేఖ

**- తై బజార్ వెంటనే రద్దు చేయాలని లేఖ**

**సూర్య, రాయికల్**

రాయికల్ పట్టణ మున్సిపల్ పరిధిలోని రైతులు,రైతు కూలీలు,తోపుడు బండ్ల చిరు వ్యాపారులను ఆదుకోవాలని రాయికల్ పట్టణంలో తై బజార్ వెంటనే రద్దు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌కు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లేఖ రాశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లేఖలో వివరాలు పేర్కొంటూ చిరు వ్యాపారుల,రైతుల,కూలీలపై ఆర్థిక భారం తగ్గించేందుకు తై బజార్ రద్దు చేయాలని,రైతులు, కూరగాయల విక్రయదారులు,రైతు కూలీలు,తోపుడు బండ్ల చిరు వ్యాపారులపై తై బజార్ చిట్టి రూపం తో ఆర్థిక భారం పడకూడదనే సంకల్పంతో మూడు దశాబ్దాల క్రితమే జగిత్యాల మున్సిపల్ పరిధిలో తై బజార్ చిట్టి పన్ను వసూళ్లు నిలిపివేసారని లేఖలో తెలిపారు.అలాగే రాయికల్ పట్టణంలో తై బజార్ రద్దు చేయాలని జిల్లా కలెక్టర్,రాయికల్ మున్సిపల్ కమిషనర్‌కు లేఖ పంపినట్లు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వివరించారు.

## రోడ్డు ఎక్కుతున్న మురికి నీరు

**- పట్టించుకునేది ఎవరు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ స్టేడియం పక్కన రత్నాపూర్ గ్రామ పంచాయతీ రాంనగర్‌ను అనుకోని ఉన్న సిమెంట్ రోడ్డు ప్రక్కనుండి తెలంగాణ చౌరస్తాకు వెళ్లే రహదారిలోని మురికి నీరు రోడ్డు పైకి ఎక్కుతుంది. రాంనగర్ లోని మురికి కాలువ నీరు స్టేడియం గోడను అనుకోని రావడం జరుగుతుంది. ఈ మురికి కాలువ లేకపోవడంతో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. దుర్వాసన వెదజల్లుతోంది. ప్రక్కన ఉన్న గృహాలలో ఉన్న వారికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. దీనిపై అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.